తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి : 02 సంచిక 344 హైదరాబాద్ : సంపాదకులు : గున్నాల అనిల్‌రెడ్డి శనివారం 31-5-2025 పేజీలు : 12 వేల : 5

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
97050 43131 | 8096660656

## సంపన్నుల చేతుల్లో అసైన్డ్
## భూములుంటే స్వాధీనమే

**హైదరాబాద్, మే 30:** పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములు బడాబాబుల చేతుల్లో ఉంటే, వాటిని స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. అసైన్డ్ భూముల హక్కులను తండ్రి నుంచి వారసులకు బదిలీ చేసే అవకాశం గతంలో లేదని.. భూభారతి చట్టం కింద ఆ అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. ఇవే భూములను పేదలు కొనుగోలు చేసి ఉంటే వారికీ హక్కులు కల్పిస్తామన్నారు. ధనవంతుల చేతుల్లో ఉంటే మాత్రం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని స్పష్టం చేశారు. సచివాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. తొలి విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిననాలుగు మండలాల్లో 13వేల దరఖాస్తులు వచ్చాయనిచెప్పారు. చట్టబద్ధంగా పరిష్కరించగల అంశాలను పరిష్కరించామని, తిరస్కరించిన దరఖాస్తులకు ఎందుకు తిరస్కరించామనే వివరణ కూడా ఇచ్చామని తెలిపారు. సాదాబైనామా కింద ఆన్‌లైన్‌లో 9.26లక్షల దరఖాస్తులు ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టులో స్టే ఉందని, దాన్ని ఎత్తివేయించేందుకు ప్రయత్నిస్తున్నా మన్నారు. రెవెన్యూ సదస్సుల్లోనూ అత్యధికంగా సాదాబైనామా దరఖాస్తులే వస్తున్నాయన్నారు. ప్రభుత్వ భూములను క్రమబద్ధీకరించాలనీ దరఖాస్తులొచ్చాయని, అలాంటి వాటిని ఆమోదించబోమని స్పష్టంచేశారు. రెండో విడత రెవెన్యూ సదస్సులు నిర్వహించిన 28 మండలాల్లో 46వేల దరఖాస్తులు వచ్చాయని చెప్పారు. వాటిలో 21 శాతం దరఖాస్తులను పరిష్కరించామని తెలిపారు. సర్వే నంబరు ఒకచోట, భూమి మరోచోట ఉన్న రైతులకు వారి సర్వే నంబర్లలో ఉన్న భూ మార్పిడికి అవకాశం కల్పించామని చెప్పారు. ధరణిలో సక్రమంగా చేసి ఉంటే ఇవాళ ఇన్ని దరఖాస్తులు వచ్చేవి కావన్నారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన 2.10లక్షల మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇప్పటిదాకా రూ.135కోట్ల బిల్లులు చెల్లించామని చెప్పారు.

# 'బ్రహ్మోస్'తో పాక్‌కు
# నిద్ర లేని రాత్రులు

**- ఉగ్ర, వైమానిక స్థావరాల్ని ధ్వంసం చేసిన క్షిపణులు - ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు**
**- ఉగ్రవాద పాము మళ్లీ పడగ విప్పితే తొక్కేస్తాం - బిహార్, యూపీ పర్యటనలో ప్రధాని మోదీ**

**కాన్పూర్, మే 30:** బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని ప్రధాని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనిక శక్తిని యావత్ ప్రపంచం కళ్లారా చూసిందని చెప్పారు. జమ్మూకశ్మీరులోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి మన బలగాలు దీటుగా బదులిచ్చాయని, పాక్‌లోని ఉగ్రవాదులకు తగిన గుణపాఠం నేర్పాయని తెలిపారు. శుక్రవారం మోదీ బిహార్, యూపీలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేయడంతో పాటు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో రూ.47,600 కోట్ల విలువైన 15 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. రక్షణ రంగంలో పెద్దపెద్ద కంపెనీలు ఉత్తరప్రదేశ్‌కు వస్తున్నాయన్నారు. అమేఠీలో ఏకే203 రైఫిల్ తయారీ ప్రారంభమైందని చెప్పారు. ఈ సందర్భంగా మోదీ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. మన అక్కచెల్లెళ్ల సిందూరాన్ని తుడిచివేసిన ఉగ్రమూకల పీచమణిచామని, పాక్‌లోని వాళ్ల స్థావరాలను ధ్వంసం చేశామన్నారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత స్వదేశీ ఆయుధ శక్తి ప్రపంచానికి తెలిసిందని పేర్కొన్నారు. పాక్ భూభాగంలోని ఉగ్ర స్థావరాలను మన క్షిపణి వ్యవస్థలు ధ్వంసం చేశాయన్నారు. బ్రహ్మోస్ క్షిపణులు.. శత్రువులకు నిద్రలేని రాత్రులను మిగిల్చాయని మోదీ చెప్పారు. "ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు. స్వదేశీ ఆయుధ సామర్థ్యం, మేకిన్ ఇండియా శక్తిని ఇది ప్రపంచానికి చూపించింది. పాకిస్థాన్‌లో



వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉగ్రస్థావరాలను కూడా నాశనం చేశాం. మన ఆయుధాలు, క్షిపణులు పాక్ భూభాగంలోకి చొచ్చుకెళ్లి శత్రువులను వణికించాయి" అని ప్రధాని పేర్కొన్నారు. బ్రహ్మోస్ క్షిపణులతో తమ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేసిందని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ వెల్లడించిన నేపథ్యంలో ప్రధాని మోదీ మన క్షిపణుల గొప్పతనం గురించి ప్రస్తావించడం గమనార్హం. అంతకుముందు ఆయన బిహార్‌లోని కారకత్‌లో రూ.48,520 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడారు. ఉగ్రవాదం పాములాంటిదని.. మళ్లీ పడగ విప్పితే ఏ కలుగులో దాక్కున్నా బయటికి లాక్కొచ్చి దాన్ని తొక్కి చంపేస్తామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ భారత అమ్ములపొదిలోని ఓ బాణం మాత్రమేనని చెప్పారు. భారత సైన్యం దాడులతో దిగివచ్చిన పాకిస్థాన్.. యుద్ధాన్ని ముగించాలంటూ వేడుకుందని చెప్పారు. అణ్వాయుధ బెదిరింపులకు భారత్ భయపడదని, దాని ఆధారంగా నిర్ణయాలు తీసుకోదని తేల్చిచెప్పారు.

**శుభం ద్వివేది కుటుంబ సభ్యులకు ప్రధాని పరామర్శ**

పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన కాన్పూర్ వాసి శుభం ద్వివేది(31) కుటుంబాన్ని ప్రధాని మోదీ శుక్రవారం పరామర్శించారు. మోదీని చూడగానే కుటుంబ సభ్యులు బోరున ఏడ్చారని, వారికి ప్రధాని ధైర్యం చెప్పారని మృతుడి బంధువు సౌరభ్ తెలిపారు. ప్రధాని కూడా భావోద్వేగానికి గురయ్యారన్నారు. ఏడో తరగతి చదువుతున్న శివన్య తివారీ అనే బాలిక గీసిన 'ఆపరేషన్ సిందూర్' చిత్రపటాన్ని ప్రధాని నరేంద్ర మోదీ స్వీకరించారు. సభా వేదికపై నుంచి ఆ బాలిక గీసిన చిత్రపటాన్ని చూసిన మోదీ, దానిని తీసుకురావాలని తన భద్రతా సిబ్బందికి సూచించారు. అలాగే ఆ చిత్రపటంపై బాలిక పేరు, చిరునామా రాయమని అడిగారు. ఆమెకు తానే స్వయంగా ఒక లేఖ పంపుతానని హామీ ఇచ్చారు.

# అటవీ చట్టాలు సంస్కరించండి

**కేంద్రానికి రాష్ట్ర మంత్రి సీతక్క విజ్ఞప్తి**



**హైదరాబాద్, మే 30:** అడవుల్లో నివసించే గిరిజనుల అభివృద్ధికి చేపట్టే కార్యక్రమాలను అడ్డుకోకుండా అటవీ శాఖ చట్టాలను సంస్కరించాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర మంత్రి ధనసరి సీతక్క విజ్ఞప్తి చేశారు. ఎస్డీఎఫ్ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. పీఎం జన్మన్, ధర్తి అబజన జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ అనే కేంద్ర పథకాల అమలుపై శుక్రవారం హైదరాబాద్‌లోని తాజ్ డెక్కన్ హోటల్‌లో జరిగిన ఆగ్నేయ రాష్ట్రాల సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వశాఖ, ఛత్తీసగఢ్, ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల గిరిజన సంక్షేమశాఖ అధికారులు పాల్గొన్నారు. అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు అటవీ పర్యావరణ మంత్రిత్వశాఖ నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ఈ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజనులకు ప్రత్యేకంగా 22 వేలకుపైగా పక్కా గృహాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 'ఇందిరా సౌరగిరి జల వికాసం' పథకం పేరిట పోడు భూములను రైతులు సాగుకు సద్యం చేసుకునేందుకు వీలుగా సౌర విద్యుత్తు - పంపుసెట్లను అందించి నీటి పారుదల వసతులను కల్పిస్తున్నట్లు తెలిపారు. సీఎస్ కె.రామకృష్ణారావు మాట్లాడుతూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి పథకం ఫలితాలు అడవుల్లోని ప్రతి గిరిజనుడికి అందుతాయని చెప్పారు. కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ అదనపు కార్యదర్శి మనీష్ ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలో అమలవుతున్న పథకాలను ప్రశంసించారు. సమర్ధవంతంగా ఆయా పథకాల అమలుకు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ కార్యదర్శి శరత్, ట్రైఫైడ్ ఎండీ హృదేశ్ కుమార్, ఛత్తీసగఢ్ గిరిజన సంక్షేమశాఖ అధికారి సోన్‌మోని బోరో పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్‌పై ముఖ్యమంత్రి సమీక్ష

**హైదరాబాద్, మే 30:** రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) దక్షిణ భాగంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడ్ విధానం (హ్యామ్)లో అభివృద్ధి చేయబోయే రోడ్లు, హైదరాబాద్-మంచిర్యాల గ్రీన్‌ఫీల్డ్ రహదారులపైనా చర్చించారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగం రోడ్డు మొదలయ్యే చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు ఉన్న అలైన్‌మెంట్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. మార్గమధ్యంలో ఉన్న భూములు, నీటి వనరుల వివరాలు తెలుసుకు న్నారు. వికారాబాద్ జిల్లా పూడూరు పరిధిలో రాబోయే



మార్గంపై పలు కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అదే విధంగా హ్యామ్ విధానంలో అభివృద్ధి చేయతలపెట్టిన పలు రోడ్ల గురించి కూడా ఆరా తీశారు. ఆర్అండ్‌బీ పరిధిలో హ్యామ్ కింద మొదటి దశలో 5,190 కి.మీ. మేర రోడ్లను నిర్మించాలని గుర్తించినట్లు అధికారులు సీఎంకు వివరించారు. మొదటి దశలో గ్రామ, మండల, జిల్లా అనుసంధాన రోడ్లు ఎన్ని ఉన్నాయనే వివరాలను కూడా తెలిపారు. హ్యామ్ రోడ్లపై జాగ్రత్తగా వ్యవహరించాలని సీఎం రేవంత్ సూచించినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని నిర్ణయించిన నేపథ్యంలో అధికారులు రూపొందించిన మూడు ప్రతిపాదనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్కడి నుంచి రహదారిని నిర్మించేందుకు అవకాశం ఉందనేదానిపై వివరాలు తెలుసుకున్నారు. ఈ మార్గంపైనా పలు సూచనలు చేశారు. కాగా, ఏషియన్ అథ్లెటిక్ చాంపియన్‌షిప పోటీల్లో స్వర్ణ పతకాన్ని సాధించిన అగసర నందినికి.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ హయాంలో
# అస్తవ్యస్త పాలన

**- రేవంత్ పాలనలో సమస్యలు పరిష్కారం: తుమ్మల**
**- అధికారులు అవినీతికి దూరంగా ఉండాలి: ఉత్తమ్**
**- సన్నబియ్యంతో సర్కారుకు మంచిపేరు: కోమటిరెడ్డి**

**సూర్యాపేట,మే 30:** బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అస్తవ్యస్తంగా మారిందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. రాజకీయ, ఆర్థిక సమస్యలున్నప్పటికీ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అందరం కలిసి సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని చెప్పారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ధాన్యం కొనుగోళ్లు, వ్యవసాయం, భూభారతి, ఇరిగేషన్, ఇందిరమ్మ ఇళ్లపై నిర్వహించిన నల్లగొండ ఉమ్మడి జిల్లా స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లలో అగ్రగామిగా నిలిచిందన్నారు. రైతుభరోసాకు రూ.13వేలకోట్లు, రైతుల రుణమాఫీకి రూ.21వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అన్ని శాఖల అధికారులు అవినీతికి ఆస్కారం లేకుండా పని చేయాలన్నారు. తప్పులు చేసే అధికారులు ఇబ్బందులు పడతారని హెచ్చరించారు. గత పదేళ్లలో అధికారుల అలసత్వం, అవినీతి ఎక్కువగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటిన్నంటినీ




విడనాడాలని ఆయన స్పష్టం చేశారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ.. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి వాటిని సక్రమంగా అమలు చేయడంలో కలెక్టర్లు ముఖ్యభూమిక పోషించాలని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో లేకపోయినా సన్నబియ్యం ఇస్తున్నందున ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందన్నారు.

# పదేండ్లలో 8 వేలకు పైగా
# అనుమతులు..

**రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు : కేటీఆర్**

**లండన్:** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో.. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. దీంతో లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు. లండన్‌లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని ప్రధాన ఉపన్యాసం ఇచ్చారు. ఈ సదస్సులో వివిధ దేశాల రాజకీయ నాయకులు, ప్రభావశీల వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కేంద్రంగా సాగిన పాలన, ఆలోచనలు అద్భుత ఆవిష్కరణలుగా మారిన విధానంతో పాటు తెలంగాణ విజయ ప్రస్థానాన్ని కేటీఆర్ తన ప్రధానోపన్యాసంలో



వివరించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్‌లో టాప్ 5 మల్టీనేషనల్ కంపెనీల అతిపెద్ద క్యాంపస్‌లు నెలకొల్పాయి. టీఎస్ ఐపాస్‌తో సెల్ఫ్ సర్టిఫికేషన్ విధానం ప్రవేశపెట్టాం. కేసీఆర్ తీసుకొచ్చిన టీఎస్ ఐపాస్‌తో పెట్టుబడులను భారీగా ఆకర్షించింది. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇలాంటి విప్లవాత్మక విధానం లేదు. పదేండ్లలో 8 వేలకు పైగా అనుమతులు, రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తెలంగాణకు ఐటీ కంపెనీలు తీసుకువచ్చి 10 లక్షల మంది స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాము. మినిమమ్ గవర్నమెంట్.. మ్యాగ్జిమమ్ గవర్నెన్స్ మా విధానం. తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. తెలంగాణలో ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించామని కేటీఆర్ గుర్తు చేశారు.

# కేసీఆర్, ఈటల పాత బంధం చిగురించింది

**- శామీర్‌పేట ఫాంహౌస్‌లో ఈటలతో హరీశ్ భేటీ - బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యం: మహేశ్ గౌడ్**

**హైదరాబాద్, మే 30:** కాళేశ్వరం విచారణ కమిషన్ నుంచి నోటీసులు రాగానే కేసీఆర్, ఈటల రాజేందర్ మధ్య పాత బంధం మళ్లీ చిగురించిందని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌గౌడ్ వ్యాఖ్యానించారు. శామీర్‌పేటలోని ఓ ఫాంహౌసలో ఈటలతో హరీశ్‌రావు భేటీ అయ్యారని, అక్కడి నుంచి కేసీఆర్‌తో వారు ఫోన్‌లో సంభాషించారన్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియా సమావేశంలో మహేశ్‌గౌడ్ మాట్లాడారు. బీఆర్ఎస్ ఒక మునిగిపోయిన నావ అని, ఆ నావలో ఉన్న వస్తువుల్లో వాటాల కోసమే కేసీఆర్ కుటుంబంలో కొట్లాట జరుగుతోందని చెప్పారు. అసెంబ్లీలో 8 సీట్లున్న బీజేపీతో బీఆర్ఎస్ కలిస్తే.. ఆ పార్టీ 8 సీట్లకే పరిమితమవుతుందన్నారు. కేసీఆర్ కూతురు కవిత, బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యల్ని పోల్చి చూస్తే బీజేపీలో బీఆర్ఎస్ విలీనం తథ్యమన్న సంగతి స్పష్టమవుతోందని వెల్లడించారు. రాజాసింగ్, కవిత వ్యాఖ్యలతో బీజేపీ, బీఆర్ఎస్ లోపాయికారి ఒప్పందం గుట్టు వీడిందన్నారు.

రాజాసింగ్ లేవనెత్తిన అంశాలకు జవాబు చెప్పకుండా.. రాహుల్‌పై విమర్శలు చేయడం బీజేపీ నేతల చేతగానితనమేనని మహేశ్ మండిపడ్డారు. 'పాక్‌పై యుద్ధంతో సాధించిందేంటి.. కోల్పోయింది ఏంటని ప్రజలు అడుగుతున్నారు.

# భోపాల్‌లో హిందూ విద్యార్థినులే లక్ష్యంగా ఫర్హాన్ ఖాన్ ముఠా అత్యాచారాలు

**వేరే నగరాల నుంచి వచ్చిన విద్యార్థినులను ట్రాప్ చేసిన ముఠా సభ్యులు**

**నకిలీ హిందూ పేర్లు, ఖరీదైన కార్లతో యువతులను ఆకర్షించిన వైనం**



మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో వెలుగు చూసిన దారుణ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఫర్హాన్ ఖాన్ అనే ప్రధాన నిందితుడి నేతృత్వంలోని ఓ ముఠా హిందూ మతానికి చెందిన విద్యార్థినులను పథకం ప్రకారం లక్ష్యంగా చేసుకుని అత్యాచారాలకు పాల్పడటం, వారిని మత మార్పిడికి బలవంతం చేసేందుకు యత్నించడం వంటి దారుణాలకు ఒడిగట్టింది. విచారణలో నిందితుడు పశ్చాత్తాపం చూపకపోగా, హిందూ యువతులపై అత్యాచారం చేయడం తన నమ్మకాల ప్రకారం "పుణ్యకార్యం" అని చెప్పడం అందరినీ విస్మయానికి గురిచేసింది.ఫర్హాన్ తనపై అత్యాచారానికి పాల్పడి, ఇస్లాం మతంలోకి మారాలని బలవంతం చేశాడని 19 ఏళ్ల యువతి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. ఫర్హాన్ నుంచి తప్పించుకోవడానికి బాధితురాలు ఇండోర్‌కు పారిపోయినప్పటికీ నిందితుడు ఆమెను వెంబడించి వేధింపులు కొనసాగించాడు.పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. ఫర్హాన్, అతని అనుచరులు ప్రధానంగా ఇతర నగరాల నుంచి భోపాల్‌కు చదువుకోవడానికి వచ్చిన విద్యార్థినులను లక్ష్యంగా చేసుకున్నారని తేలింది. ఇలాంటి యువతులపై సాధారణంగా తక్కువ ఆంక్షలు ఉండటం, ఒంటరిగా ఉండటంతో సులభంగా వలలో వేసుకోవచ్చని ముఠా సభ్యులు భావించినట్లు తెలుస్తోంది. బాధితులను ఆకర్షించడానికి ఈ ముఠా సభ్యులు హిందూ పేర్లతో పరిచయం చేసుకోవడం, ఖరీదైన కార్లతో తిరుగుతూ డబ్బున్న వారిలా నటించడం వంటివి చేసేవారని దర్యాప్తులో వెల్లడైంది.పోలీసుల విచారణలో ఫర్హాన్ తాను "హిందూ అమ్మాయిల జీవితాలను నాశనం చేయడం" అనే ఏకైక లక్ష్యంతోనే ఈ ముఠాను ఏర్పాటు చేశానని, తన చర్యలను ఒకరకమైన "జిహాద్"గా భావిస్తున్నానని అంగీకరించినట్లు సమాచారం. తాను చేసిన నేరాలకు పశ్చాత్తాప పడటానికి బదులుగా గర్వపడుతున్నట్లు నిందితుడు ప్రవర్తించాడని పోలీసులు తెలిపారు.దర్యాప్తు కొనసాగుతున్న కొద్దీ మరింతమంది బాధితులు ధైర్యంగా ముందుకు వస్తున్నారు. తాజాగా ఐదో బాధితురాలు బయటకు వచ్చింది. ఏడాది క్రితం ఫర్హాన్, మరో నిందితుడు అలీ తనపై అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసింది. అశోకా గార్డెన్ ప్రాంతంలో భోజనానికి పిలిచి, గంజాయితో నింపిన సిగరెట్ ఇచ్చి మత్తులోకి దించిన తర్వాత లైంగిక దాడికి పాల్పడ్డారని తెలిపింది. ఈ విషయం బయటకు చెబితే అసభ్యకరమైన వీడియోలు, ఫోటోలు విడుదల చేస్తామని నిందితులు బెదిరించినట్లు పేర్కొంది.ఈ కేసులో నేరాల సరళి, వ్యవస్థీకృత దుర్వినియోగం వంటివి 1992 నాటి అజ్మీర్ అత్యాచార కుంభకోణాన్ని గుర్తుకు తెస్తున్నాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు మొత్తం ఐదుగురిని అరెస్టు చేశారు. ఫర్హాన్, అలీలపై సామూహిక అత్యాచారం ఆరోపణలపై కేసులు నమోదు చేసి, వారిని పోలీసు కస్టడీలో ఉంచి విచారిస్తున్నారు. ఈ నేరాల పూర్తి స్వరూపాన్ని వెలికితీసి, నిందితులందరినీ చట్టం ముందు నిలబెట్టేందుకు అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు

# అవినీతి పెంచి పోషించింది బిఆర్ఎస్ పార్టీనే, వెన్నతో పెట్టి విద్యనేర్పించావు

**కాంగ్రెస్ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



పది సంవత్సరాలుగా భారత రాష్ట్ర సమితి పార్టీలో పెంచి పోషించింది నీవే, వాళ్లకు వెన్నతో పెట్టి విద్య నేర్పించావు, అంతటికీ కారణం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అనే నువ్వే అని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు, తప్పులు చేసేది నువ్వు, మీద నుండి కాంగ్రెస్ పార్టీ అని అనవసరంగా నోరు పారేసుకుంటున్నట్లు ఉందని అన్నారు. శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొంటూ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించిన విషయాలన్నీ అబద్ధమే అన్నారు. మీడియా మైకు గొట్టాలు కనిపించగానే ఎమ్మెల్యేకు ఎక్కడ లేని పూనకం వస్తుందని పేర్కొన్నారు. పదేళ్లు బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కూకట్పల్లి ఎమ్మెల్యే అనుచరులు చేసిన అక్రమ నిర్మాణాల వెలికి తీస్తే బండారం బండారం బయటపడుతుందన్నారు. ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు సతీష్ అరోరా కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో చేపట్టిన అక్రమ నిర్మాణాలు కోకొల్లలు అది అందరికీ తెలిసిన విషయమే. అప్పుడు ఎమ్మెల్యేకు తన అనుచరుల ఆగడాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజభోగాలు అనుభవించి ఇప్పుడు ఏమీ లేకపోవడంతో పిచ్చి లేస్తుందన్నారు. ఎమ్మెల్యే అనుచరులే కాకుండా బిఆర్ఎస్ కార్పొరేటర్లు సైతం అనేక ప్రాంతాల్లో అక్రమ నిర్మాణాలు చేపట్టి విపరీతంగా డబ్బు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

# షాద్ నగర్ వద్ద దాబాలో రూ.3 కోట్ల డ్రగ్స్ పట్టివేత

**- ఇద్దరు అరెస్ట్?, పరారీలో మరో ముగ్గురు - హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం పట్టివేత**

**మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని అరెస్టు చేసిన ఎస్ఓటి, షాద్ నగర్ పోలీసులు**




రంగారెడ్డి జిల్లా సైబరాబాద్? కమిషనరేట్? పరిధిలోనీ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా హెరాయిన్?ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రూ.3 కోట్ల విలువ చేసే కేజీన్నర హెరాయిన్?ను స్వాధీనం చేసుకోగా, రాజస్థాన్? రాష్ట్రంలోని నాగ్?పూర్?కు చెందిన వికాస్? సాహు అనే నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. నిందితుడి నుంచి హెరాయిన్?తో పాటు ఓపీఎం, పోపీ స్ట్రా, డ్రై గాంజాను స్వాధీనం చేసుకున్నట్లు సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపారు. సైబరాబాద్? సీపీ మీడియా సమావేశం శుక్రవారం ఆయన కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సైబరాబాద్? సీపీ అవినాశ్? మహంతి తెలిపిన వివరాలు ప్రకారం, మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్ నుంచి డ్రగ్స్ తెస్తున్నట్లు గుర్తించారు. పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితులు ధూల్?పేటకు చెందిన సలీం, జల్పల్లికి చెందిన రాజు, మధ్యప్రదేశ్?కు చెందిన గణపత్?లుగా గుర్తించారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారన్నారు. షాద్?నగర్?లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న వికాస్ సాహుతో పాటు మరో వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశామన్నారు. గతంలో దాబా యజమాని సంజుభాయ్?తో కలిసి వికాస్? గంజాయి విక్రయించినట్లు పోలీసులు గుర్తించారు. ఇటీవల అతడు మరణించడంతో దాబాను వికాస్ సాహు నిర్వహిస్తున్నాడనీ దాబాకు వచ్చే వారికి కూడా డ్రగ్స్ విక్రయించినట్లు విచారణలో తేలినట్లు చెప్పారు. "షాద్ నగర్ ?లోని రాయికల్ టోల్?గేట్ వద్ద భారీగా హెరాయిన్ డ్రగ్స్ పట్టుకున్నాం అని అన్నారు. షాద్‌నగర్‌లోని సంజుభాయ్ మార్వాడి దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న సమాచారం రావడంతో అక్కడ నిఘా పెట్టాం అని హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ సీజ్ చేశాం అని అన్నారు. దాబాలో పనిచేసే వంట మనిషి వికాస్ సాహు రాజస్థాన్ నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి అతడికి తెలిసిన కస్టమర్స్?కు విక్రయిస్తున్నాడు. రూ. 3 కోట్ల విలువ చేసే హెరాయిన్ అతడి వద్ద పట్టుకున్నాం అని రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓపీఎం, డ్రగ్స్ తెస్తున్నారనీ బస్సు ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్నారనీ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం అని తెలిపారు. డ్రగ్స్ విక్రయంలో ప్రమేయం ఉన్న మరో ముగ్గురి పేర్లను వికాస్ సాహూ విచారణలో తెలిపాడనీ సలీం, రాజు, గణపత్ అనే ఈ ముగ్గురు వ్యక్తులు పరారీలో ఉన్నారనీ త్వరలోనే పట్టుకుంటాం అని"సైబరాబాద్ పోలీస్ కమిషనర్అవినాష్ మహంతి మీడియా సమావేశంలో తెలిపారు.

# నేడు షాద్ నగర్‌కు హీరోలు సుధీర్ బాబు, గల్లా అశోక్ రాక

**ఎఫ్ సిఎన్ ఫౌండేషన్ లో కేక్ కటింగ్ - కాంగ్రెస్ యువనేత ఏపీ మిథున్ రెడ్డి తదితరుల రాక**

**పాలమూరులో సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ**



టాలీవుడ్ ప్రముఖ హీరో సుధీర్ బాబు అదే విధంగా వర్ధమాన నటుడు గల్లా అశోక్ లు నేడు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వస్తున్నారు. పాలమూరులో టాలీవుడ్ సూపర్ స్టార్ కీర్తిశేషులు సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం సందర్భంగా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎఫ్ సీఎన్ ఫౌండేషన్ లో ఉదయం 8:30 గంటలకు వృద్ధాశ్రమంలో అల్పాహార కార్యక్రమం తో పాటు కేక్ కటింగ్ ఉంటుందని కృష్ణ మహేష్ ప్రజాసేన ఆల్ ఇండియా అధ్యక్షులు ఎండి ఖాదర్ గోరి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. సూపర్ స్టార్ కృష్ణ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హీరోలు సుధీర్ బాబు అశోక్ తో పాటు పాలమూరు కాంగ్రెస్ యువకిశోరం ఏపీ మిథున్ రెడ్డి హాజరవుతున్నట్టు ఖాదర్ గోరి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అభిమానులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఖాదర్ గోరి తెలిపారు.

# పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన



తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇంద్రమ్మ గృహాలు ప్రతి పేదవాడికి చెందాలనే దిశగా ప్రజలకు లబ్ధి పొందే విధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం జిన్నారం మండలం జిన్నారం గ్రామపంచాయతీకి సంబంధించి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇంద్రమ్మ గుహల నిర్మాణం కార్యక్రమం లో స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ మేడం గారు మరి హౌసింగ్ ఏఈ మేడం గారు మరియు జిన్నారం గ్రామ సెక్రెటరీ గారు లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అలాగే నిర్మాణం చేపట్టాల్సిన విషయాలు లబ్ధిదారులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన



తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇంద్రమ్మ గృహాలు ప్రతి పేదవాడికి చెందాలనే దిశగా ప్రజలకు లబ్ధి పొందే విధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం జిన్నారం మండలం కొడకంచి గ్రామపంచాయతీకి సంబంధించి తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇంద్రమ్మ గుహల నిర్మాణం కార్యక్రమం కొడకంచి గ్రామ సెక్రెటరీ ఇంచార్జ్ రత్నమాల మేడం గారు వడ్డే కృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ జిన్నారం ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ పాతూరు మల్లేష్ సోలాక్ పల్లి వెంకటేష్ మెండే నర్సింలు జిన్నారం నీలవేణి సంగీత విలేజ్ ప్రెసిడెంట్ కృష్ణ గౌడ్ మద్దికుంట నాగరాజ్ వీరేందర్ కొన్నింటి రాజు కుమ్మరి రమేష్ ఎం రాజు బాలగొని రాములు వడ్డే రాములు దుర్గేష్ బాలేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

## పేదల కల సహకారమైన వేళ ఇంద్రమ్మ గృహాలకు శంకుస్థాపన



తెలంగాణ కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇంద్రమ్మ గృహాలు ప్రతి పేదవాడికి చెందాలనే దిశగా ప్రజలకు లబ్ధి పొందే విధంగా ఇందిరమ్మ గృహాల నిర్మాణం జిన్నారం మండలం సొలక్ పల్లి గ్రామలో తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టినటువంటి ఇంద్రమ్మ గుహల నిర్మాణం కార్యక్రమంలో సొలక్ పల్లి గ్రామ సెక్రెటరీ గారు మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు కలిసి లబ్ధిదారులకు గృహ నిర్మాణానికి ప్రొసీడింగ్ పత్రాలను అందించడం జరిగింది అలాగే నిర్మాణం చేపట్టాల్సిన విషయాలు లబ్ధిదారులకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సొలక్ పల్లి గ్రామ పెద్దలు మరియు యువకులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## కూకట్పల్లి ఎమ్మెల్యే కార్పొరేటర్ లతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నియోజక వర్గ కార్పొరేటర్ లతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను ఎంతో వేదిస్తున్నారని వీరి అరాచకాలకు ప్రజలు బలి అవుతున్నారని వారికి అండగా ఉండాలని తెలిపారు. బి ఆర్ ఎస్ పరిపాలన లో కెసిఆర్ నాయకత్వం లో ఎపుడు కూడా ఇలాంటి అరాచకాలు జరగలేదని అన్నారు. తమ పార్టీ నిరుపేదలకు ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఈపాటికే ప్రజలు కాంగ్రెస్ పాలనలో విసుగెత్తి పోయారని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దమ్ నరసింహ యాదవ్,ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ, సబియా గౌసుద్దీన్, మహేశ్వరి శ్రీహరి,పగడాల శిరీష బాబురావు,మందడి శ్రీనివాసరావు,మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగడాల బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# నేను సైతం బీసీల కోసం అంటూ పల్లె పల్లెలో గ్రామ కమిటీలు



జిల్లేడు చౌదరిగుడా మండల బీసీ సేన మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో మహిళ గ్రామ కమిటీ ఎన్నిక అధ్యక్షురాలుగా కుమ్మరి భీమమ్మకు నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్‌లబీసీ సేన

మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని చలివేంద్రం పల్లి గ్రామంలో కమిటీలు వేయడం జరిగింది. ఉపాధ్యక్షురాలు పి పద్మమ్మ ప్రధాన కార్యదర్శి పి మాధవి సహాయ కార్యదర్శి ఎస్ అంజమ్మ కోశాధికారిగా అహ్మద్బీ లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ప్యాట జయ శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రతి గ్రామ%శీ%లో మహిళలందరూ చైతన్యం కావాలని గ్రామాలలో 60 శాతం మన బీసీలే ఉన్నారు. కానీ మన బీసీలకు సరైన న్యాయం జరగట్లేదు కాబట్టి మహిళలందరూ ఏకమై మన హక్కుల కోసం నేను సైతం నా ఊరి కోసం అని ప్రతి మహిళ నడుం బిగించి ముందుకు రావాలన్నారు.బర్కకృష్ణ న్న పిలుపుమేరకు మండలంలోని అన్ని గ్రామాలు తిరుగుతూ గ్రామ కమిటీలు వేస్తున్నాము మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శులు చెన్న బాల్ రాజు ప్యాటశ్రీకాంత్ శ్రీనివాస్ మరియు గ్రామ మహిళలు పురుషులు పాల్గొన్నారు..

# మహిళా శక్తిని చాటుదాం..!

### ఫరూక్ నగర్ మండల బీసీసేన అధ్యక్షురాలు జక్కుల జలజ

### కొండన్నగూడ, మధురాపూర్, గంట్లవెల్లి గ్రామాల్లో నూతన బీసీ సేన కమిటీలు

### విస్తృతంగా కమిటీల ఏర్పాటుతో బిసి సేన పర్యటనలు

మహిళా శక్తిని ఈ సమాజంలో చాటాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని బిసి సేన ఫరూక్ నగర్ మండల అధ్యక్షురాలు జక్కుల జలజ అన్నారు. శుక్రవారం మండలంలోని కొండన్నగూడ, మధురాపురం, గంట్లవెల్లి గ్రామాలలో జరిగిన నూతన బిసి సేన కమిటీల కార్యక్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకునీ వాటిని ప్రకటించారు. అధ్యక్షురాలుగా కుమ్మరి చెన్నమ్మ ఉపాధ్యక్షురాలు గజ శంకరమ్మ గౌడ్ ప్రధాన కార్యదర్శి కుమ్మరి బాలమణి కార్యదర్శి బాలమోని కొమరమ్మ సహాయక కార్యదర్శి కటిక రాణెమ్మ ను ఎన్నుకోవడం జరిగింది. కొండన్నగూడ యాదయ్య విష్ణుకుమార్ మాట్లాడుతూ మహిళల్లో చైతన్యం రావాలని బీసీలు ఎప్పుడు ముందంజలో ఉండాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకటేష్, ఫరూక్ నగర్ మండల మహిళా ఉపాధ్యక్షులు అనుప స్రవంతి రాజు, నందిగామ మండలం ఉపాధ్యక్షులు నర్సింలు పాల్గొన్నారు.

**మధురాపురంలో..**

ఫరూక్ నగర్ మండలం మధురాపూర్ గ్రామంలో మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్లు అధ్యక్షురాలు తెలిపారు. అధ్యక్షురాలుగా సద్దుల మహేశ్వరి చుక్కజ్యోతి ఉపాధ్యక్షురాలు ప్రధాన కార్యదర్శిగా కమ్మరి పారిజాతం కార్యదర్శిగా మంగళ యాదమ్మ



సహాయక కార్యదర్శిగా దొడ్డి వరమ్మ ను ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫరూక్ నగర్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతి రాజ్ ఫరూక్ నగర్ 27వ వార్డు అధ్యక్షురాలు సరస్వతి హాజరై కమిటీని విజయవంతం చేశారు.

**గంట్లవెల్లి గ్రామంలో..**

ఫరూక్ నగర్ మండలం గంట్లవెల్లి గ్రామంలో గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్టు ప్రకటించారు. గంట్లవెల్లి గ్రామంలో అధ్యక్షురాలు మంగలి లావణ్యని ఉపాధ్యక్షురాలుగా పబ్బుల పుష్పలతోని ప్రధాన కార్యదర్శిగా కమ్మరి స్వాతి గారిని కార్యదర్శిగా నందిగామ చంద్రకళని సహాయక కార్యదర్శిగా మంగలీ స్వాతిని ఎన్నుకోవడం జరిగిందనీ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా ఉపాధ్యక్షురాలు స్రవంతిరాజ్ సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మాకు ఇండ్లు అద్దెకు కూడా ఇవ్వటం లేదు

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మాకు కేటాయించి మమ్మల్ని ఆదుకోండి



22వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే 'వీర్లపల్లి శంకర్"కు తమ ఆవేదనను వ్యక్తం చేసిన కేశంపేట్ రోడ్డు సిక్కులోల్లుడబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉన్నచోట సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఏడుకోట్లు రూపాయల నిధులు మంజూరుమరో నెల రోజుల్లో పే డబల్ బెడ్ రూం ఇండ్లు నిరుపేదలకు అందుతాయి ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" భరోసాగత 40 సంవత్సరాలుగా షాద్ నగర్ పట్టణంలో నివాసం ఉంటున్నాము ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మా జీవితాల్లు మారడం లేదని షాద్నగర్ కేశంపేట్ రోడ్డు సిక్కుల్లోలు షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్ల పల్లి శంకర్" తమ ఆవేదనలు వివరించారు. శుక్రవారం రోజు 22వ వార్డు మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను కలిసి తమకు షాద్ నగర్ పట్టణంలో ఉండేందుకుగాను అద్దెకు ఇల్లు ఇవ్వడం లేదని, గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని తెలిపారు. తమకు డబల్ బెడ్ ఇండ్లు రూములు కేటాయించి మా పిల్లల భవిష్యత్తు కు భరోసా ఇవ్వాలని సిక్కు లోల్లు ఎమ్మెల్యేని కోరారు. కనీసం సిక్కుల్లోలకు అద్దెకు ఇండ్లు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ కోసమే గత రాత్రి మంత్రులతో సమావేశం ఏర్పాటు చేసుకోవడం గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపేద ప్రజలకు అందలేకపోయాయని, రోడ్లు కరెంటు నీటి సదుపాయం లేనందున వాటిని సమకూర్చేందుకు ఏడుపొట్ల రూపాయల నిధులు కూడా కేటాయించడం జరిగిందని మరో నెల రోజుల లోపు ఇల్లు పేద ప్రజలకు అందేందుకు కృషి చేస్తానని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ భరోసా ఇచ్చారు. స్థానిక మాజీ కౌన్సిలర్ నడికూడా సరిత యాదగిరి యాదవ్ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు కాలనీ మెయిన్ రోడ్డు అభివృద్ధికి చర్యలు

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### మెయిన్ రోడ్డు సిసి కోసం ఎమ్మెల్యేను కలిసిన రైతు కాలనీ సంక్షేమ సంఘం

షాద్ నగర్ పట్టణంలోని ప్రముఖ కోట మైసమ్మ చారిత్రాత్మక దేవాలయంగా వెలసిన ప్రాంతంలో మెయిన్ రోడ్డు అభివృద్ధికి అధికారులు సత్వరమే చర్యలు తీసుకుంటారని స్థానిక ఎమ్మెల్యే వీలపల్లి శంకర్ వెల్లడించారు. శుక్రవారం ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో రైతు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జర్నలిస్ట్ ఎండి ఖాజాపాషా కెపి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మురళీమోహన్ అప్పి, సంక్షేమ సంఘం సభ్యులు విజయరాములు గౌడ్, ప్రదీప్, ప్రశాంత్, స్వాతి శివ, రాకేష్, రామచంద్రయ్య, యువ నాయకులు మంగమదు, యూసుఫ్ భాయ్ తదితరులు ప్రత్యేకంగా కలుసుకుని వినతిపత్రం అందజేశారు. రైతు కాలనీ ప్రముఖ దేవాలయంగా విరాజిల్లుతున్న కోట మైసమ్మ దేవాలయం నుండి న్యూ సిటీ కాలనీ లింక్ రోడ్డును సిసి రోడ్డుగా నిర్మాణం చేపట్టాలని, కాలనీలో అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో వేసిన సిసి రోడ్డు నాణ్యత లేకపోవడంతో రోడ్డు జాడ లేకుండా పోయిందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రజల ఆకాంక్ష భక్తుల అభిప్రాయం మేరకు ఎంతో అవసరం ఉన్న ఈ రోడ్డును సీసీ రోడ్డుగా మార్చి ఇబ్బందులు తొలగించాలని ఎమ్మెల్యేకు సూచించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సాధారణ నిధుల నుండి ఈ రోడ్డును వేయిస్తామని పేర్కొన్నారు.

**వెంకటేశ్వర కాలనీ, తిరుమల కాలనీల అభివృద్ధికి కృషి**

పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ తిరుమల కాలనీలలో పలు సిసి రోడ్లు అండర్



గ్రౌండ్ డ్రైనేజీ పనులను అవసరమైన చోట ఏర్పాటు చేయాలని స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు మురళీమోహన్ అప్పి, మంగ మధు, యూసుఫ్ భాయ్ తదితరులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే శంకర్ హామీ ఇచ్చారు. కాలనీవాసుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినందుకు ఎమ్మెల్యేకు ఆయా కాలనీల సంక్షేమ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# ఆల్విన్ కాలనీలో ఘనంగా శ్రీ రామాలయం నాలుగవ వార్షికోత్సవ వేడుకలు

### ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యేలు



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శివమ్మ కాలనీ లో గల శ్రీ రామాలయం 4వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి శాసనసభ్యులు పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్, హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్యఅతిథిలను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, ఎండి ఇబ్రహీం,యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, జిల్లా గణేష్, రాజేష్ చంద్ర, కాశినాథ్ యాదవ్, ఆలయ చైర్మన్ రామచందర్, కాలనీ అధ్యక్షులు కె.నరసింహులు, సిద్దయ్య, జి.కృష్ణ, జి.అంజి, నవీన్, గిరి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ పుట్టినరోజు వేడుకలు




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

బిజెవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ కొరడాల నరేష్ సాయి కుమార్ కి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, హరీష్ రెడ్డి, కూకట్పల్లి డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు అవినాష్ పటేల్, లోకేష్,సిద్ధార్థ్,దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

### అభినందనలు తెలిపిన ఫ్రెండ్స్ యూత్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ వద్ద వేసవి కాలం సందర్భంగా ప్రతి సంవత్సరం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈ సంవత్సరం కూడా లాస్ట్ బస్టాప్ వద్ద గత నెల రోజుల క్రితం యూత్ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేశారు. అయితే జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ వద్దగల నవీన్ ఫోటో స్టూడియో అధినేత వేముల నారాయణ నేత కొన్ని సంవత్సరాల క్రితం మృతి చెందాడు. కాగా ఆయన జ్ఞాపకార్థం ఆస్ట్రేలియాలో ఉంటున్న కుమారుడు వేముల సాయినేత వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రం వద్ద మినరల్ వాటర్ పంపిణీ చేయాలని విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యు లు సాయికి అభినందనలు తెలియజేశారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం 31-5-2025



# డిప్యుటేషన్లపై వెళ్తానంటే సేవలు అందించేది ఎవరు..?

**మీకు డిప్యుటేషన్లకు అనుమతి ఎవరిచ్చారు.. - నా నియోజకవర్గంలో రికమండేషన్లు నడవవు..**

**వైద్య ఆరోగ్యశాఖ తీరుపై షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" ఆగ్రహం - షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో 8 మంది డాక్టర్ల డిప్యూటేషన్ పై విస్మయం**

**వెంటనే డిప్యూటేషన్లు రద్దు చేయిస్తా..? - ఎవరిని అడిగి ఎవరి అనుమతితో ఈ డిప్యుటేషన్ల దందా నడిచింది..?**

**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహణ అధికారి డాక్టర్ విష్ణువర్ధన్ తో ఎమ్మెల్యే**



నియోజకవర్గ ప్రజలు కార్పొరేట్ వైద్యం చేయించుకోలేక ఉచిత వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శిస్తారని వారికి నాణ్యమైన సేవలు అందించాల్సిన వైద్యులు వారి వెసులుబాటు చూసుకొని రోగులను గాలికి వదిలేసి పోతామంటే ఎలా? కొంచమైనా బాధ్యత లేదా..? డిప్యుటేషన్లపై వెళ్తానంటే ఇక్కడ సేవలు అందించేది ఎవరు..? ఎవరి సహకారంతో ఈ డిప్యూటేషన్ల దందా నడిచింది..? అంటూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, సంవిధాన్ బచావో తెలంగాణ రాష్ట్ర సభ్యులు వీర్లపల్లి శంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి కార్యనిర్వహణాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన విషయాలను సేకరించి ప్రభుత్వంతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం చర్చ చేశారు. ఈ క్రమంలో 8 మంది ఉద్యోగులు డిప్యూటేషన్ పై వెళ్లారని తెలుసుకుని ఎమ్మెల్యే శంకర్ ఆశ్చర్యానికి గురయ్యారు. ఇదేం పద్ధతిని ప్రశ్నించారు. ప్రజలకు సేవలు అందిస్తామని ఉద్యోగాల్లో చేరి తమవసులు బాటు కోసం ఇతర చోటికి వెళ్లిపోవడం మంచి సంప్రదాయం కాదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. తన నియోజక`వర్గంలో పేద ప్రజలకు ఎవరు వైద్య సేవలు అందించాలని అధికారులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తదితర అధికారులతో ఎమ్మెల్యే స్వయంగా ఫోన్లో మాట్లాడారు. ఆసుపత్రిలో ఇద్దరు గైనకాలజిస్ట్ డాక్టర్లు, అదేవిధంగా చింత పిల్లల డాక్టర్లు ఇద్దరు, మరో ఎంబిబిఎస్ డాక్టర్, ఊపిరితిత్తుల స్పెషలిస్ట్, చర్మ వైద్య నిపుణుల విభాగంలో పనిచేస్తున్న వైద్యులు 8 మంది వరకు సుమారు డిప్యూటేషన్ల పై ఎలా వెళ్తారని ప్రశ్నించారు. ఇది మంచి పద్ధతి కాదని ఇక్కడ ప్రజలు ఏమైపోవాలని అధికారులను ఎమ్మెల్యే శంకర్ గట్టిగా నిలదీశారు. తమ సౌలభ్యం సౌఖ్యం కోసం పేదల ప్రాణాలను బలి పెడతారా అలాంటప్పుడు ఈ వృత్తిలోకి ఎందుకు వస్తారని ఎమ్మెల్యే కార్యనిర్వాహణాధికారి డాక్టర్ విష్ణువర్ధన్ ను నిలదీశారు.

**డిప్యూటేషన్లను ప్రోత్సహిస్తే సహించను**

ప్రభుత్వ శాఖల్లో అతి ముఖ్యమైన వైద్య ఆరోగ్య శాఖలో షాద్ నగర్ డిప్యూటేషన్ల పర్వం పై ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆగ్రహం అసహనం వ్యక్తం చేశారు. ఇదంతా ఒక తమాషాగా మారిందని ఇదేం పద్ధతి అని ఉన్నతాధికారులతో మాట్లాడారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ అన్నివేళల్లో ముఖ్యమైన సేవలు అందించడానికి ప్రయత్నిస్తుంటే ఇద్దరు గైనకాలజిస్టులు చర్మ వ్యాధి నిపుణులు ఊపిరితిత్తుల నిపుణులు చిన్న పిల్లల వైద్యులు అందరూ డిప్యూటేషన్ల పై వెళ్లిపోతే ఇక్కడి ప్రజలకు సేవలు ఎవరు అందిస్తారని ప్రశ్నించారు.

వెంటనే ఈ డిప్యూటేషన్లను రద్దు చేసుకోవాలని లేకపోతే ప్రభుత్వంతో మాట్లాడి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

**నా నియోజకవర్గంలో రికమండేషన్లు నడవవు..**

షాద్ నగర్ నియోజకవర్గంలో ప్రభుత్వ ఉద్యోగులు ఇష్టానుసారంగా డిప్యూటేషన్లపై వెళ్తాము అంటే కుదరదని పేద ప్రజలకు అసౌకర్యం కల్పిస్తానంటే తాను ఊరుకోనని ఎమ్మెల్యే శంకర్ తీవ్ర ఆగ్రహన్నీ వ్యక్తం చేశారు. ఇంత పెద్దవారైనా డిప్యూటేషన్ ల కోసం రికమండు చేస్తే తన నియోజకవర్గ విషయంలో చెల్లదని తాను ఊరుకోబోనని ఎవరైనా సరే నిలదీస్తానని ఎమ్మెల్యే ఖరాఖండిగా చెప్పారు. తన వద్ద పనిచేసే ఉద్యోగులను ఎవరో రెగమెంట్ చేసి డిప్యూటేషన్ల పై తీసుకువెళ్లి చేస్తామంటే ఎలా కుదురుతుందని శంకర్ అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటివి తన వద్ద కుదరవని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తో పాటు అవసరమైతే ముఖ్యమంత్రితో కూడా మాట్లాడుతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**డిప్యూటేషన్లపై వెళ్ళిన వారు వీరే..!**

షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో డిప్యుటేషన్ల పై వెళ్లిన వారి జాబితాలో.. కళ్లకు సంబంధించిన సివిల్ సర్జన్ పద్మలత, చిన్నపిల్లల వైద్యుడు హసీబ్ జహాన్, మరో చిన్న పిల్లల వైద్యుడు ఖాజా కలిమొద్దిన్, గైనకాలజిస్ట్ మాధవి లత, రాధిక ఎంబిబిఎస్, ఊపిరితిత్తుల స్పెషలిస్ట్ శివ రాహుల్, కాంట్రాక్ట్ ఉద్యోగిని డాక్టర్ సౌమ్యశ్రీ, చర్మ వైద్య నిపుణులు షేకసింగ్ డిప్యూటేషన్ లపై వెళ్లినట్లు ఎమ్మెల్యే గుర్తించారు..

## ఎవరెస్ట్ బేస్ క్యాంప్ ఎక్కిన తెలంగాణలోని నగరానికి చెందిన డాక్టర్లు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**



తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరం కూకట్పల్లికి చెందిన పదిమంది డాక్టర్లతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు డాక్టర్ వంశీ రెడ్డి తన డాక్టర్ల బృందంతో కలిసి నేపాల్ దేశం నుండి ట్రెక్కింగ్ చేస్తూ ఎవరెస్టు బేస్ క్యాంప్ చేరుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీ ఎవరెస్టు డేను పురస్కరించుకొని నేల మట్టం నుండి ఎవరెస్టు బేస్ క్యాంప్ 5364 మీటర్లు ఎక్కగా అక్కడి నుండి కాలపత్తర్ 5555 మీటర్ల ఎత్తు ఎక్కామని తెలిపారు. ఎవరెస్టు డే సందర్భంగా చేరుకున్నందుకు వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎవరెస్టు శిఖరము ఎక్కే బేస్ క్యాంప్ వద్ద జాతీయ జెండాను ఎగరవేసేందుకు అక్కడకు చేరుకున్నట్లు ఫోన్ లైన్లో తెలిపారు. ఈ కార్యక్రమంలొ డాక్టర్ కేదర్ వంశీధర్, డాక్టర్ ప్రదీప్ రెడ్డీ, డాక్టర్ కమలాకర్, డాక్టర్ పవన్, డాక్టర్ రమేష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ శివ, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మఇల్లుఒక్కటేనా బొంతపల్లిలోఅధికారులబహిష్కరణ




**సబండనాదం/ తెలుగు దినపత్రిక /మే 31 గుమ్మడిదల పురపాలక** సంఘం పరిధిలో గల బొంతపల్లి వార్డు కార్యాలయం పరిదిలో ఇందిరమ్మ ఇళ్ళ భూమి పూజ చేయటానికి వచ్చిన అధికారులను మేజర్ గ్రామ పంచాయతి బొంతపల్లిలో 6000 ఓట్లు ఉండగా 10 వేల మంది జనాభా కలిగిన ఊరికి ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడత కేవలం ఒక్కటి మాత్రమే మంజూరు చేయడాన్ని వ్యతి రేకిస్తూ గ్రామస్తులు తీవ్రమైన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇల్లు భూమి పూజ కోసం గ్రామానికి వచ్చిన అధికారులను గ్రామస్తులు గ్రామం నుండి బహిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సురభి నాగేందర్ గౌడ్ మరియు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులు మాట్లాడుతూ గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలో గల గ్రామాల కన్నా అతితక్కువ రావడం చాలా బాధాకరం బొంతపల్లి మేజర్ గ్రామ పంచాయతీగా ఉండి, అనేక నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, కేవలం ఒక్క ఇళ్ళు మంజూరు కావడం అంటే మా గ్రామాన్ని అవమా నిస్తు న్నారని మాకు అన్యాయం చేస్తు న్నారని కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఇంత పెద్ద గ్రామానికి ఒక్క ఇల్లు ఎలా సరిపోతుంది అని నిలదీశారు ఇతర అర్హుల గురించి ఎవరు పట్టించుకుంటారు అంటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికారులు భూమి పూజ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వెళ్లిపోయారు. గ్రామస్తుల సమస్యపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు

**ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక**

ఇందిరమ్మ కమిటీ ప్రమేయం లేకుండా లబ్ధిదారుల ఎంపిక జరగడం పట్ల స్థానికులు మండిపడ్డారు. "ప్రభుత్వం ప్రత్యేకంగా కమిటీని ఏర్పాటు చేస్తే, వాళ్ల అభిప్రాయం లేకుండానే ఎలా ఎంపిక చేస్తారు?" అని గ్రామస్థులు అధికారులను నిలదీశారు. కమిటీని పక్కనపెట్టి, ఒకే ఒక్క లబ్ధిదారుడిని ఎంపిక చేయడంపై అనేక సందేహాలు వ్యక్తమయ్యాయి. అధికారులు గ్రామస్తుల ఆగ్రహాన్ని ఎదుర్కోలేక, భూమి పూజ కార్యక్రమాన్ని రద్దు చేసుకుని వెనుదిరిగారు. గ్రామస్థులు ఈ విషయంలో మండల స్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, లబ్ధిదారుల ఎంపికను తిరిగి సమీక్షించాలని డిమాండ్ చేశారు పేదలకు ఇందిరమ్మ ఇళ్ల కళా సాకారమవ్వాలంటే, ప్రభుత్వం నియమించిన కమిటీలను గౌరవించడం, పారదర్శకంగా ప్రవర్తించడం ఎంతో అవసరమని గ్రామస్థులు స్పష్టం చేశారు. మా బొంతపల్లిలో చాలామంది నిరుపేదలు ఉన్నారని పూరి గుడిసెల్లో పురాతనమైన పెంకుటిల్లలో తమ జీవితాలను కొనసాగిస్తున్నారని ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఇందిరమ్మ ఇల్లు వస్తే కట్టుకుంటామని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న నిరుపేదలు అనాధలు, వృద్ధులు, ఒంటరి మహిళలు ఇందిరమ్మ ఇల్ల కోసం కళ్ళల్లో వత్తులు పెట్టుకుని ఆశగా ఎదురు చూస్తున్నారుఇంత పెద్ద గ్రామంలోఇందిరమ్మ ఇళ్ల మంజూరికి అర్హత కలిగిన వారు ఉన్నప్పటికీ ఒక్కటే మంజూరు చేయడం పట్లతమ ఆవేదన వ్యక్తం చేశారు అన్ని విధాల అర్హత కలిగిన వారు అధికారుల నిర్లక్ష్య వైఖరి తగదంటూ ఇప్పటికే ప్రభుత్వంపై ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్న బొంతపల్లి గ్రామంలో, పథకాలకు అర్హులైన అనేక మంది అనాధలు, వృద్ధులు, ఒంటరి మహిళలు, పూరి గుడిసెల్లో పురాతన శిథిలావస్థకు చేరిన పెంకుటిల్లలో నివసిస్తున్న నిరుపేదలు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లకు నోచుకోకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సురభి నాగేందర్ గౌడ్ పాలకవర్గ సభ్యులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి ఆలేటి సంజీవరెడ్డి శ్రీచూర్ణం చక్రపాణి ఉప్పునూతల అశోక్ గౌడ్ పొన్నబోయిన లక్ష్మీనారాయణ గారెలు మల్లేష్ మల్లన్న గారి శ్రీనివాస్ ఎల్లకొల్ల నరసింహులు బిక్షపతి రెడ్డి గిద్దె రాజు సురభి వినోద్ గౌడ్ ఉప్పునూతల వినయ ఆటుగళ్ల సుధాకర్ ఎలా కోళ్ల లక్ష్మణ్ బయన్న శ్రీశైలం సత్తారం ప్రభాకర్ తలుపుల శ్రీనివాస్ కూర శంకర్ ఎల్లకొల్ల మనీలా జాంగిర్ బి తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అమరవీరుల స్థూపానికి, తెలంగాణ తల్లి విగ్రహనికి స్థలం కేటాయించండి



ఉద్యమకారుల సంక్షేమ సమితి షాద్ నగర్ నియోజకవర్గం తరుపున అమరవీరుల స్తూపం మరియు తెలంగాణ తల్లి విగ్రహం నిర్మాణానికి స్థలాన్నీ కేటాయించాలని ఫరూఖ్ నగర్ ఎంపీడీఓ బన్సీలాల్ కు వినతిపత్రం శుక్రవారం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ పి. వెంకట్రాంరెడ్డి, పి. ప్రభాకర్, ఏ. శ్రీనివాస్ రెడ్డి, జి. సుధాకర్, రవికుమార్ గౌడ్, జంగారి నర్సిములు, జంగారి రవి, బాలు నాయక్, కుడుముల మల్లేష్, ఎల్లోజీ, కోమరేష్, అల్లాడ శేఖర్, వడ్ల రవిశంకర్, సింగపాక శివకుమార్ ఇ. రాజు పాల్గొనారు..

## సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



షాద్నగర్ మున్సిపాలిటీ 12వ వార్డులో ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన ఈ రోజు షాద్నగర్ మున్సిపాలిటీ 12వ వార్డులోని నాగులపల్లి లక్ష్మి మరియు కుమ్మరి లక్ష్మి లకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు అందించి నిర్మాణ పూజ కార్యక్రమలలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగనామోని సత్తయ్య, దిలీప్ కుమార్, సాయి కుమార్, రమేష్, వార్డు ఆఫీసర్ నాగేందర్ తదితరులు పాల్గొన్నారు?

## షాద్ నగర్‌లో మక్తల్ ఎమ్మెల్యే వాహనానికి ప్రమాదం

**ఎమ్మెల్యే శ్రీహరి ఇన్నోవా వాహనాన్ని ఢీకొన్న ఐ20 కార్**

**తృటిలో తప్పిన ప్రమాదం మహబూబ్ నగర్ జిల్లా, మక్తల్**



ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కు ఘోర ప్రమాదం తృటిలో తప్పింది. శుక్రవారం ఉదయం హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్ వైపుతో వెళ్తున్న %u+% 38 6669 నెంబర్ గల ఇన్నోవా కారును పక్కన నుండి వస్తున్న ఐ 20 కారు వేగంగా ఢీకొట్టింది. షాద్ నగర్ రాయికల్ టోల్ ప్లాజా వద్ద ఈ ఘటన జరిగింది. ప్రమాదంలో ఎమ్మెల్యే కారుకు స్వల్పంగా ధ్వంసం కాగా ఎవ్వరికి ఎలాంటి గాయాలు కాలేదనీ ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.

## చదరంగం క్రీడాకారులకు ప్రత్యేక శుభవార్త

**జూన్ 04న షాద్ నగర్ టౌన్ లెవెల్ చెస్ పోటీలు**



రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గలో షాద్ నగర్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ జూన్ 04వ తేదీన షాద్ నగర్ పట్టణంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాకులు ఆర్బిటర్ వానరసి జగన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతాంజలి యోగా సెంటర్ ఆవరణంలో షాద్ నగర టౌన్ లెవెల్ రెండవ చదరంగం పోటీలు నిర్వహించనున్నారు. ఈ చదరంగం పోటీలలో 7, 9, 11, 13, 15, 17 సంవత్సరాల వయసుగల బాలబాలికలు అందరికీ అవకాశం కల్పిస్తున్నారు. చదరంగ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే క్రీడాకారులు పేర్లను నమోదు, ఇతర వివరాలకు 9346843126 ,9666723582 నెంబర్లు సంప్రదించాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు అందజేత



ఏర్గట్ల, ( ఎయిర్ గట్ల మండల్) నిజాంబాద్ జిల్లా ఎయిర్ గట్ల మండల్ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు తప్పకుండా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాలే శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షేక్ కరీం అన్నారు. ఏర్గట్ల మండలంలోని భట్టాపూర్ లో స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి ఆకుల రవి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రఫీ, చిలుక ప్రసాద్, లబ్ధిదారులు,తదితరులు,పాల్గొన్నారు.

# తెలంగాణ ఎవడి పాలు ఎవరి ఖాతాలో ఉద్యమాలు

**విత్తు నాటింది ఎవరు.. ఫలాలు తింటుంది ఎవరు. - పని చేయనివారు సైతం ఉద్యమకారులుగా ప్రచారం**

**అడ్రస్ లేని అసలైన ఉద్యమకారులు.. -తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన మిగతావారు ఉద్యమకారులు కారా.**

**పార్టీలతో ఉంటేనే ఉద్యమకారులా..? - అసలు ఏమిటి ఉద్యమకారుడి అర్హత..**

**ప్రభుత్వం ముందు బోలెడన్ని ప్రశ్నలు..!**




నిజమైన ఉద్యమకారులపై కమ్ముకున్న నీలి నీడలు ఎవడి పాలయ్యిందిరో తెలంగాణ.. అంటూ గత ప్రభుత్వ వైఫల్యాలపై పాటలు పాడుకున్నాము.. ఉద్యమకారులకు గుర్తింపు లేదంటూ విమర్శల అస్త్రాలు సంధించాం.. వర్తమానంలోకి వస్తే ఎవడి పాలయ్యిందిరో ఉద్యమం.. అంటూ కొత్తగా పాడుకోవలసిన పరిస్థితి. చెట్టు ఒకరిది.. ఫలాలు మరొకరివి.. ఒకరి చెట్టు పేరు చెప్పి మరొకరు కాయలు అమ్ముకునే పరిస్థితి... అసలు ఏం జరుగుతోంది ఇక్కడ.. నిజమైన ఉద్యమకారుడు ఎవరు.. ఎవరి వల్ల తెలంగాణ కల సహకారం అయింది.. ప్రస్తుతం ఎవరు తెలంగాణ ఉద్యమకారులుగా చలామణి అవుతున్నారు.. ఈ ప్రశ్నలన్నింటికీ సమాధాన్ని వెతుక్కుంటూ ముందుకు వెళితే..

**నాటి ఉద్యమ బాట..**

తెలంగాణ ఉద్యమం రెండవ దశ ప్రారంభమై పాతికేళ్లు కావస్తోంది.. మొదట ఒక పార్టీతో.. ఒక వ్యక్తితో ప్రారంభమైన ఈ ఉద్యమం క్రమక్రమంగా పుంజుకుంటూ వచ్చింది. తెలంగాణ ఇవ్వాల్సిందే అంటూ నరనరానా ఉద్యమాన్ని నింపుకున్న తెలంగాణ ప్రజలు పోరాటరంగంలో అడుగు పెట్టారు. వివిధ కుల సంఘాలు, వివిధ మత సంఘాలు, వివిధ ఉద్యోగ కార్మిక సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టులు, వ్యాపార సంఘాలు.. ఒకటేమిటి అన్ని వర్గాలు తెలంగాణ ఉద్యమమే లక్ష్యంగా, తెలంగాణ సాధన కర్తవ్యంగా ముందుకు సాగాయి. మరోవైపు అప్పటి టీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్, బిజెపి, ఇతర పార్టీలలోని నాయకులు కూడా తెలంగాణ పోరాటం వైపు అడుగులు వేశారు. సకలజనుల సమ్మె, ధూమ్ ధాం, ఉద్యోగ సంఘాలు, జర్నలిస్ట్ సంఘాలు పెన్ డౌన్, రైలు రోకో, వంట వార్పు, ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి వంటి కార్యక్రమాలలో పెద్ద ఎత్తున అన్ని వర్గాలు పాల్గొన్నాయి. మరోవైపు కళాకారులు కూడా తమ ఆటపాటలతో ఉద్యమానికి ఊపిరి పోశారు. దీనిపై స్పందించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసుకునేందుకు మార్గం సుగమం చేశారు. ఇందులో కేసీఆర్ కీలక పాత్ర పోషించినప్పటికీ అన్ని వర్గాల పోరాటంతోనే తెలంగాణ స్వప్నం సాకారమైందనేది స్పష్టం. ఇక వర్తమానం లోకి వస్తే..

**ఏరీ ఉద్యమకారులు..?**

ప్రస్తుతం తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు ఇస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఉద్యమకారులు కుప్పలు తెప్పలుగా పుట్టుకు వస్తున్నారు. కానీ వీరిలో నిజమైన తెలంగాణ ఉద్యమకారులు ఎవరు అన్నదే ప్రశ్న. ఎందుకంటే అప్పట్లో ప్రధానంగా తెలంగాణ ఉద్యమం కోసమే ఏర్పాటు అయిన తెలంగాణ జేఏసీ సభ్యులు గానీ, ఉద్యోగ, ఉపాధ్యాయ, జర్నలిస్టు సంఘాల సభ్యులు కానీ ఎక్కడ కనిపించడం లేదు. అలాగే పార్టీలకు అతీతంగా ఉద్యమకారులను గుర్తించాల్సి ఉండగా కేవలం ఒక పార్టీకే సంబంధించిన ఎక్కువ నేతలు ఉద్యమకారులుగా చలామణి అవుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో కెసిఆర్ పార్టీలో పని చేసిన నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో కూడా తిరుగుతున్నారు. వాళ్లే వీలు వీళ్లే వాళ్ళు అన్నట్టు ఉంది పరిస్థితి. మరి చిత్తశుద్ధితో ప్రాణాలకు తెగించి, పోలీసుల లాఠీ దెబ్బలను భరించి ఉద్యమంలో ముందుకు సాగిన అసలైన ఉద్యమకారులు ఎక్కడున్నట్లు.. ఏమైనట్లు.. అన్నదే ప్రశ్న. ప్రస్తుతం ఉన్న వారిలో కొంతమంది ఉద్యమకారులు ఉన్నప్పటికీ చాలామంది షో పుటప్.. ఉద్యమకారులు ఉన్నారనే విమర్శలు ఎక్కడ చూసిన వినిపిస్తున్నాయి. వీరిని ఉద్యమకారులుగా గుర్తించి ప్రభుత్వం ఫలాలను అందజేస్తే నిజమైన ఉద్యమకారుల పరిస్థితి ఏమిటన్నది ప్రశ్న. ఇళ్ల స్థలాలు ఇవ్వాలి, తెలంగాణ విగ్రహం ఏర్పాటు చేయాలి అన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ అసలు జెండా పాతింది ఎవరు..? పదేళ్లు అనేక కష్టాలను భరించి ఉద్యమంలో పోరాడింది ఎవరు..? ఆ తరువాత పదవులు అనుభవించింది ఎవరు..? అన్నది ఒక్కసారి గుర్తిస్తే నిజమైన ఉద్యమకారులను గౌరవించినట్లు అవుతుంది. ప్రభుత్వ ప్రతినిధిగా షాద్ నగర్ నియోజకవర్గ విషయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ దిశగా అడుగులు వేయాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉంది.

**మీరు సరి.. మేము మరి..?**

తెలంగాణ ఉద్యమంలో అడుగడుగున ఉద్యమాన్ని తమ అక్షరాల ద్వారా వెలుగులోకి తెచ్చి ఉద్యమాన్ని ఉవ్వెత్తున ఎగిసిపడేలా కృషి చేయడమే కాకుండా, ప్రత్యక్షంగా కూడా సంఘాల వారిగా ఉద్యమం వైపు నడిచిన ఘనత జర్నలిస్టులది. 2001బి14 మధ్యన జరిగిన ఉద్యమంలో పాత్రికేయుల పాత్రను ఎవరు కాదనలేరు. అప్పట్లో సీనియర్ జర్నలిస్టులుగా ఉన్న కొందరు నాయకత్వంలో ఆంధ్రజ్యోతి పాత్రికేయులు మోహన్ రెడ్డి, శివకుమార్, జర్నలిస్టు కేపీ, వేణు, ఈనాడు పాత్రికేయులు కస్తూరి రంగనాథ్, సాక్షి పాత్రికేయుడు శరత్, ఉర్దూ పాత్రికేయుడు మన్సూర్ తో పాటు అప్పటి పాత్రికేయులందరూ ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్పంచుకున్నారు. ప్రతి పోరాటానికి తమ అక్షరంతో ప్రాణం పోశారు. కానీ జర్నలిస్టులను ఉద్యమకారులుగా గుర్తించాలని గత ప్రభుత్వానికి గాని, ఇప్పటి ప్రభుత్వానికి గాని ఎలాంటి ఆలోచన రాలేదు. ఇంటి స్థలాల విషయంలో కూడా వారికి ఇప్పటిదాకా మోక్షం లేదు. జర్నలిస్టులు అసలు ఉద్యమకారులా.. కాదా.. అన్నదానిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. అప్పుడెప్పుడో తెలంగాణ ఆవిర్భావ సమయంలో సీనియర్ జర్నలిస్టులకు గుంపులో గోవిందంలా ఒక శాలువా కప్పి మమ అనిపించారు (అది కూడా ఉద్యమంలో పనిచేయుని వారిని కూడా కొందరిని కలుపుకొని అది ఎవరి ప్రాబ్లం కోసం తెలియదు). అది కాదు ఉద్యమకారులుగా జర్నలిస్టులకు మిగతా ఉద్యమకారులకు అందించే ఫలాలు కూడా అందినప్పుడే ప్రభుత్వం వారిని గుర్తించినట్లు అవుతుంది. దీనిని కూడా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని జర్నలిస్టు సంఘాల నాయకులు కోరుతున్నారు.

**విద్యార్థుల, ఉద్యోగుల పాత్ర మరువలేనిది**

తెలంగాణ ఉద్యమంలో మొదట లైన్లో వినిపించే ఉద్యమకారుల పేర్లలో ముఖ్యంగా విద్యార్థులు ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకులు.. మరి వీరంతా ఇప్పుడు ఎక్కడ ఉన్నారు..? ఎక్కడ కనిపిస్తున్నారు. సంక్షేమ సంఘాల పేరుట ఉద్యమకారులు చేపడుతున్న కార్యక్రమాల్లో వీళ్లకు సమాచారం ఉందా..? అసలు వీరిని గుర్తించారా..? అన్న విషయాలు తెలియాల్సి ఉంది. ఉదమకారుల ఎంపికలో కూడా రాజకీయాలు తగవని మరికొందరు పత్రికా కార్యాల యాలకు ఫోన్లు చేసి చెబుతున్నారు. విద్యార్థ నాయకులు ఎంతోమంది తెలం గాణ ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి కొట్లాడిన వారు ఉన్నారు. కర్షక కార్మిక ఉపాధ్యాయ విద్యార్థి సంఘాల నాయకులు ఈ పోరాటాల్లో ముందున్నారు. అసలు ఉద్యమాల్లో కనిపించని వారు కూడా ఇప్పుడు ఉదమకారులుగా చలామణి అవుతున్నారు. గత పదేళ్లలో ఎంతోమంది ఉద్యమకారులు కాని వారు కూడా తెలంగాణ ప్రభుత్వాల్లో పాలుపంచుకొని దర్జాగా కాలం వెళ్లదీశారు. ఇప్పుడు ఉద్యమకారుల సంక్షేమ సంఘం పేరిట చేస్తున్న కార్యక్రమాలు మంచివే అయితే ఎంతమందిని నిజమైన ఉద్యమకారులను గుర్తించారు ప్రజలకు తెలియవలసిన అవసరం ఉంది.

# రైతులకు అన్నిరంగాల్లో తోడ్పాటు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్తలు పాటించాలి - ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

రైతులకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, రైతులు నకిలీ విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి అని స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేట ప్రాథమిక సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో రైతులకు 50 శాతం సబ్సిడీతో జనుము, జీలుగు విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జారె చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు భూసారం పెంచి వారి పెట్టుబడి ఖర్చులు తగ్గి లాభదాయకమైన వ్యవసాయానికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రభుత్వం 50% సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అన్ని రంగాల్లో తోడ్పాటును అందిస్తోందని నాయకులు అధికారులు కూడా రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. త్వరలోనే విశాల సహకార పరిమితి సంఘం ఆధ్వర్యంలో నాణ్యమైన వరి విత్తనాలు పంపిణీ చేస్తుందన్నారు. అవసరమున్న అర్హులైన రైతులు సమీప సహకార సంఘాన్ని సంప్రదించాలని కోరారు. నకిలీ విత్తనాలతో మోసపోకుండా జాగ్రత్త వహించాలని, అధికారులు కూడా నకిలీ విత్తనాల కట్టడికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో గల పేరాయిగూడెం గ్రామాన్ని సందర్శించి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అదనపు భవనాల పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలి

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట**

రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు అందించాలని ఎఐయుఎఎస్ రాష్ట్ర అధ్యక్షులు కెచ్చెల రంగారెడ్డి, సిపిఐఎంఎల్ మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు గోకినేపల్లి ప్రభాకర్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఓ ప్రకటనలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది వానాకాలం సాగు సీజన్‌కు వర్షాలు సకాలంలో పడతాయని నిపుణులు చెబుతుండగా రైతులు ఆనందంగా సాగుకు సిద్ధమౌతున్నారని అన్నారు. గత నష్టాలు, కన్నీళ్ళు దిగమింగుకొని పనులు మొదలు పెడుతున్న క్రమంలో ప్రభుత్వాలు రైతులకు సహకరించాలని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టే ప్రయత్నంలో రైతులను, వ్యవసాయ రంగాన్ని విస్మరిస్తున్నాయని అన్నారు. రైతుల గురించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నిగొప్పలు చెబుతున్నా వారికి అంత సహకారం లేకపోవడం, రైతు వ్యతిరేక విధానాలతోనే సాగు సంక్షోభం, రైతుకు నష్టాలు తలెత్తుతున్నాయని అన్నారు. కావున ప్రభుత్వాలు రైతులకు సకాలంలో రుణాలు, ఉచితంగా ఎరువులు, పనిముట్లు, విత్తనాలు సరఫరా చేయాలని లేని ఎడల రైతాంగం తరపున ఉద్యమాలు చేయనున్నట్లు తెలిపారు.



# “వెన్నుపోటు దినం” నిరసన విజయవంతం చేయండి : మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ పాలకుల కళ్ళు తెరిపించడానికి జూన్ 4వ తేదీన తలపెట్టిన “వెన్నుపోటు దినం”నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం అనపర్తి వైసిపి కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలతో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా తలపెట్టిన వెన్నుపోటు దినంలో భాగంగా జూన్ 4వ తేదీన అనపర్తి పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని తెలిపారు. సూపర్ సిక్స్ హామీలు ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయకుండా వెన్నుపోటు పొడిచిందని అవి అమలు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో భాగమే వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మాజీ ఎమ్మెల్యే సత్తి చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లాటి ఇజ్రాయిల్, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, సంపర,అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు అద్దంకి ముక్తేశ్వరరావు, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రంగంపేట, పెదపూడి జెడ్పిటీసీలు వేపకాయల రాంబాబు, వేపకాయల వెంకటలక్ష్మి రమణ, పార్టీ అనపర్తి పట్టణ కన్వీనర్ మురళీమోహన్ బాలకృష్ణా రెడ్డి, మాజీ శాప్ డైరెక్టర్ గుబ్బల అలేఖ్య లాజర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్, కవిత, హరీశ్ మధ్య ఆస్తి గొడవలు: కోమటిరెడ్డి

**ఆస్తుల కోసం కేసీఆర్ కుటుంబంలో ఫైట్ జరుగుతోందన్న కోమటిరెడ్డి**

**కేటీఆర్, కవిత, హరీశ్ రావు మధ్య విభేదాలున్నాయని వెల్లడి**

**రాష్ట్ర అభివృద్ధికి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని మండిపాటు**




తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కుటుంబంపై, పార్టీలోని అంతర్గత పరిస్థితులపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులైన కేటీఆర్, కవిత, హరీశ్ రావు మధ్య ఆస్తుల పంపకాల విషయంలో తీవ్రమైన గొడవలు జరుగుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, ఈ విభేదాలు బయటపడి వారు విడిపోకుండా ఉండేందుకే వారంతా కలిసి డ్రామా ఆడుతున్నారని సంచలన ఆరోపణలు చేశారు.కవిత రాసిన లేఖ, హరీశ్ రావు చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో నెలకొన్న తీవ్ర అంతర్గత సంక్షోభాన్ని స్పష్టం చేస్తున్నాయని కోమటిరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నేతల మధ్య సఖ్యత లేదని, వారి మధ్య సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని ఆయన పేర్కొన్నారు.గత బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని విధాలా నాశనమైందని మంత్రి కోమటిరెడ్డి మండిపడ్డారు. వారి అసమర్థ పాలన వల్లే రీజినల్ రింగ్ రోడ్డు వంటి కీలకమైన ప్రాజెక్టులు కూడా ఆగిపోయాయని విమర్శించారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయారని, ప్రజలు ఆ పార్టీని పూర్తిగా మర్చిపోయారని ఆయన ఎద్దేవా చేశారు.గత పాలకుల వల్ల రాష్ట్రం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిందని, అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను, మహాలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తోందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేయడంలో అడ్డుపడుతున్నారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నుంచి రావాల్సిన నిధుల విషయంలో కిషన్ రెడ్డి సహకరించడం లేదని ఆయన విమర్శించారు.

# ఇదే నా డిమాండ్: కవిత



:తనకంటూ ప్రత్యేకంగా అజెండా లేదని, పార్టీని కాపాడుకోవడమే తన అజెండా అని MLC కవిత స్పష్టం చేశారు. KCR తప్ప మరో నాయకత్వాన్ని అంగీకరిం చబోనని మంచిర్యాలలో మీడియతో చిట్చాట్లో పునరుద్ఘాటించారు. BJP వైపు చూడొద్దని BRSను కోరారు. BJPÔÃ పొత్తులో ఉన్న పార్టీలు బాగుపడలేదని, అందులో విలీనాన్ని ఒప్పుకోనని తేల్చిచెప్పారు. ఆవేదన భరించలేక KCRకు లేఖ రాశానని, దాన్ని బయట పెట్టినవారిని పట్టుకోవాలని డిమాండ్ చేశారు.

# మానాన్నకు నేను లేఖ రాస్తే తప్పేంటి

**నీకు నొప్పి ఏంటిరా బై! ఎమ్మెల్సీ కవిత సెన్సేషనల్ కామెంట్స్.. - అయితే నన్ను రేవంత్ రెడ్డి కోవర్టు అంటారా?**

**నన్ను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదు - కేటీఆర్, హరీశ్ లక్ష్యంగా కవిత విమర్శలు**




హైదరాబాద్: బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేసేందుకు వందశాతం ప్లాన్ జరిగిందని, తాను ఆ ప్రయత్నాలను వ్యతిరేకించానని ఎమ్మెల్సీ కవిత కుండ బద్దలు కొట్టారు. అందుకే తనను రేవంత్ రెడ్డి కోవర్టు అని ముద్ర వేసే ప్రయత్నం చేస్తున్నారంటూ పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి విమర్శలు చేశారు. పెయిడ్ పోస్టులతో బద్నాం చేస్తే ఊరుకోనని చెప్పారు.బీఆర్ఎస్ పార్టీ ట్వీట్లకే పరిమితమైందని అన్నారు. ఉద్యమాలు చేయకుండా ట్విట్టర్ లో మెసేజ్ లు పెడితే చాలా అని ప్రశ్నించారు. ఇంటి ఆడబిడ్డ మీద పెయిడ్ పోస్టులు పెట్టిస్తే మర్యాద అవుతుందా..? అని ప్రశ్నించారు. మా నాన్నకు నేను లేఖ రాస్తే నీకు నొప్పి ఏంటిరా బై..? అంటూ ప్రశ్నించారు. తాను బీజేపీలో విలీనాన్ని వ్యతిరేకించినందునే రేవంత్ రెడ్డి కోవర్టులని తనపై పడి ఏడుస్తున్నారని అన్నారు.తమ నాయకుడు కేసీఆర్ అని, ఆయన నాయకత్వంలో తప్ప ఇతరుల లీడర్ షిప్ లో పనిచేయబోనని అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. బీజేపీ వాళ్లు హాస్పిటల్ పెడితే వెళ్లిందెవరని పరోక్షంగా హరీశ్ రావును ఉద్దేశించి కవిత ప్రశ్నించారు..? తాను నల్లికుట్ల రాజకీయాలు చేయనని కూడా అన్నారు. పార్టీలో కొందరు తనకు వ్యతిరేకంగా డ్రైవ్ చేస్తున్నారని ఆరోపించారు. పార్టీలో కోవర్టులున్నారని తనమీద పడి ఏడ్వడం కరెక్ట్ కాదన్నారు.

**రాజీనామాకు సిద్ధమయ్యా**

తాను లిక్కర్ కేసులో అరెస్టయినప్పుడు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామని అనుకున్నానని కవిత చెప్పారు. రాజకీయ కక్షతోనే కేసు పెట్టారని, వద్దని కేసీఆర్ చెప్పారని అందుకే రిజైన్ చేయలేదని కవిత చెప్పారు. తనకు కేసీఆర్ సపోర్ట్ ఉన్నందునే పదవిలో కొనసాగుతున్నానని అన్నారు.

**కడుపులో బిడ్డతో ఉద్యమంలో పాల్గొన్నా**

తెలంగాణ ఉద్యమ సమయంలో తాను గర్భిణిని అని, కడుపులో బిడ్డను పెట్టుకొని ఉద్యమంలో పాల్గొన్నానని అన్నారు. తనను విమర్శించే నాయకులు చేసిన ఉద్యమాలేంటో చెప్పాలని పరోక్షంగా కేటీఆర్ ను ఉద్దేశించి అన్నారు. తాను అసలే మంచిదాన్ని కాదని, పెయిడ్ పోస్టులతో ఊరుకోబోనని చెప్పారు.

**బిట్విట్టర్ లో పోస్టు పెడితే చాలా**

బీఆర్ఎస్ పార్టీ ట్విట్టర్ కే పరిమితమైందని కేటీఆర్ ను ఉద్దేశించి కవిత అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే ట్విట్టర్ లో పోస్ట్ చేస్తే సరిపోతుందా? అని ప్రశ్నించారు. తన పై విమర్శలు చేసే వాళ్ళు తెలంగాణ తల్లి విగ్రహం మార్చితే ఏం చేశారని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి ఉద్యమాలు జరగాలని కానీ అలా జరగలేదని అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే అదానీ గురించి మాట్లాడటం ఏమిటన్నారు. రాష్ట్రానికి తెలంగాణ తల్లి ముఖ్యమా..? అదానీనా..? అని ప్రశ్నించారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసు వస్తే పార్టీగా ఏమీ చేయలేదని అన్నారు. పార్టీ లో చర్చ కూడా జరగలేదని, ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**పార్టీలోంచి పంపే దమ్మెరికీ లేదు**

'మా నాయకుడు కేసీఆర్.. మా పార్టీ బీఆర్ఎస్..' అని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తనను పార్టీలోంచి బయటికి పంపే దమ్మెవరికీ లేదని అన్నారు. ఏమా డాడికి మాత్రమే లేఖ రాసిన .. పార్టీ అధ్యక్షుడు కి కాదు.. ఆ లేఖ ఎవరు బయట పెట్టారో తేలాలని అన్నారు. తాను తన తండ్రికి వంద లేఖలు రాశానని.. ఆయన సాధారణంగా వాటిని చదివి చించేస్తారని.. ఈ సారి తన ఖర్మకు ఆయన చించేయలేదని అన్నారు. కేసీఆర్ ను కాపాడుకోవాలని అన్నారు.

**నేను క్లారిటీలోనే ఉన్నా**

తాను కన్ఫ్యూజన్ లో లేనని, క్లారిటీతోనే ఉన్నానని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కాంగ్రెస్ మునిగే నావ అని, ఆ పార్టీలో చేరబోనని చెప్పారు. రాహుల్ గాంధీ కరెక్టుగా ఉంటే దేశానికి బీజేపీ దరిద్రం పట్టకపోయేదని అన్నారు. తనకు కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలని అన్నారు. తాను అమెరికా కి వెళ్లే 20 రోజుల ముందు నుంచి వరుసగా తనపై కుట్రలు మొదలయ్యాయని అన్నారు. ఈ విషయాన్ని అప్పుడే చెప్పానని అన్నారు. అమెరికాకి పొయ్యి వచ్చేలోపు ఆ కుట్రలు చేసేశారని చెప్పారు.పార్టీలో కోవర్టులు ఎవరు.. ఎందుకు వాళ్ళను కట్టడి చేయడం లేదని ప్రశ్నించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా కేటీఆర్ కి ప్రోటోకాల్ ప్రకారం గౌరవం ఇస్తానని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్థాపించిన సాంస్కృతిక విభాగమే జాగృతి అని అన్నారు. అప్పుడు చురుగ్గా పనిచేశామని తర్వాత కేసీఆర్ సూచనలో స్లో అయ్యామని అన్నారు. ఇప్పుడు మళ్లీ రేవంత్ లాంటి ఉద్యమ ద్రోహి సీఎంగా ఉండడం తో మళ్లీ ఆక్టివ్ చేస్తున్నామని చెప్పారు. తాను ఏ తప్పు చేయలేదని, తల వంచనని క్లారిటీ ఇచ్చారు.

**పాయింట్స్..!**

= నేను మా డాడీకి వంద లెటర్లు రాసిన.. ఎప్పుడైనా చదివి చించేవారు నా ఖర్మ ఏంటో ఈ సారి చించలేదు.. ఆ లెటర్ బయటికెలా వచ్చింది ఇంటి ఆడబిడ్డపై ఎటు పడితే అటు మాట్లాడితే సరి కాదు లిక్కర్ కేసు టైం లో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేద్దామనుకున్నా రాజకీయ కక్ష తో నీ పై కేసు పెట్టారు..రాజీనామా వద్దన్నారు కడుపులో బిడ్డను పెట్టుకొని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నన్ను విమర్శించే నాయకులు చేసిన కార్యక్రమాలు ఏంటో చెప్పాలి నేను వెన్నుపోటు రాజకీయాలు చేయ.. డేర్ గా మాట్లాడుతాను నేను కన్ ఫ్యూజ్ లో లేను.. క్లారిటీతో ఉన్నా.. కాంగ్రెస్ లో చేరను కొత్త పార్టీ అవసరం లేదని, ఉన్న పార్టీని కాపాడుకుంటే చాలు

# భారీ గంజాయి పట్టివేత

**హైదరాబాద్ కేంద్రంగా - లారీలో తరలిస్తున్న సుమారు రూ.22 లక్షలు విలువజేసే 730 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్న తూర్పుగోదావరి జిల్లా పోలీసులు - వివరాలు వెల్లడించిన దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్**

**తూర్పు గోదావరి జిల్లా, దేవరపల్లి :**

లారీలో అక్రమంగా రవాణా చేస్తున్న 730 కేజీల గంజాయిని తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం యర్నగూడెంలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 22 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఇందుకు సంబంధించి దేవరపల్లి సీఐ బీ నాగేశ్వర నాయక్ మీడియాకు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ కు చెందిన కర్రే శ్రీశైలం (ఏపీ 16 టీఎక్స్ 5319) లారీలో ఒడిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి వెళ్ళి గంజాయి తీసుకుని హైదరాబాదులో నర్సిరెడ్డి, యాదయ్యలకు సప్లై చేస్తే ఎక్కువ మొత్తంలో డబ్బులు ఇస్తామని ఆశ చూపారు. దీంతో శ్రీశైలం మల్కాన్ గిరి వెళ్ళి గంజాయిని తన లారీ సీక్రెట్ కాబిన్ లో నింపుకున్నాడు. తెలంగాణా కు రవాణా చేయటానికి హైవే మార్గంలో దేవరపల్లి మీదుగా వెళుతుండగా డైమండ్ జంక్షన్ దాటిన తరువాత గోల్డెన్ ఫిష్ ధాబా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈ అక్రమ గంజాయి రవాణా గుట్టు బయట పడింది. గోల్డెన్ ఫిష్ ధాబా దగ్గర హైవే రోడ్డులో బైక్ ను లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న జంట అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో లారీ డ్రైవర్ శ్రీశైలం (ముద్దాయి) లారీతో సహా కొవ్వూరు నుంచి నల్లజర్ల పోవు ఎన్హెచ్ 16 సర్వీసు రోడ్డు పక్కన యర్నగూడెం గ్రామ శివార్లలో ఇటుకల బట్టి వద్ద ఎవరికీ కనబడకుండా లారీని పార్క్ చేశాడు. తమకు అందిన సమాచారం మేరకు గంజాయితో ఉన్న లారీని స్వాధీనం చేసుకుని, ముద్దాయిని అరెస్టు చేసినట్టు సీఐ నాగేశ్వర నాయక్ తెలిపారు. ఈ కేసులో హైదరాబాదు కు చెందిన నర్సిరెడ్డి, యాదయ్యలను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. లారీలో ఉన్న 18 గంజాయి మూటలు (730 కేజీలు), లారీ, ఒక సెల్ ఫోన్, వెయ్యి రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్టు సీఐ తెలిపారు. ముద్దాయిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కొవ్వూరు కోర్టుకు తరలించామన్నారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన దేవరపల్లి ఎస్సై, హెచ్సీ వీ చక్రవర్తి, వీ చంద్రశేఖర్, ఆరగవీ రమణ, షేక్ సలీం, పీ రామారావు లను జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ప్రత్యేకంగా అభినందించారు.




# ప్రజలు వెన్నుపోటు పొడిచారని నిరసనలు చేసే ఒకే ఒక్క పార్టీ వైసీపీ

జూన్ నాలుగో తేదీన వెన్నుపోటు దినం అని పేరు పెట్టి నిరసనలు చేయాలని వైసీపీ నిర్ణయించింది. దీనికి పోస్టర్ని కూడా సజ్జల రామకృష్ణారెడ్డి విడుదల చేశారు. జూన్ నాలుగో తేదీ ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజు. ఆ రోజు ప్రజా తీర్పు వెలుగులోకి వచ్చింది. ఆ రోజును వెన్నుపోటు దినం అంటూ వైసీపీ నిరసనలు చేపట్టడం ఆశ్చర్యకరంగా మారింది. కనీసం కూటమి ప్రభుత్వం కొలువుదీరిన రోజు నిర్వహించిన ఓ అర్థం ఉండేదని ప్రజాతీర్పు వచ్చిన రోజున నిర్వహించడం అంటే.. ప్రజల్ని అవమానించినట్లుగా ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది.వైసీపీ ఉద్దేశం కూడా అదేనని చెబుతున్నారు. తాము జనం ఖాతాల్లో రెండున్నర లక్షల కోట్లు వేశామని అయినా ప్రజలు ఇంకా ఎక్కువ హామీలకు ఆశపడి ఓట్లు వేశారని జగన్ రెడ్డి అంటూంటారు. అంటే.. ప్రజలు తనకు వెన్నుపోటు పొడిచారని ఆయన పరోక్షంగా చెబుతున్నట్లే. ఈ కోణంలో ప్రజలపై నిరసన వ్యక్తం చేస్తూ.. ఈ వెన్నుపోటు దినం నిర్వహిస్తున్నారు. ఈ వ్యవహారం వైసీపీలోనూ హాట్ టాపిక్ గా ఉంది.ప్రజా తీర్పును వ్యతిరేకిస్తూ ప్రజల్ని వెన్నుపోటుదారులుగా చెబుతూ నిర్వహిస్తున్న నిరసనలకు.. ప్రజలు ఎలా వస్తారని పలువురు ప్రశ్నిస్తున్నారు. వైసీపీ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం సందేహంగానే ఉంది. గతంలో కొన్నినిరసనలు తూ..తూ మంత్రంగా నిర్వహించి.. వంద, రెండు వందల మంది అడ్డాకూలీలతో ప్రదర్శనలు నిర్వహించి సాక్షి పేపర్ లో రాసుకున్నారు. ఈ సారి కూడా అలాగే జరిగే అవకాశాలు ఉన్నాయి.



## కవితకు మంత్రి పదవి: కేంద్ర మంత్రి



TG: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వివాదంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. 'కాంగ్రెస్ లో కవిత చేరికపై బీఆర్ఎస్ ఎందుకు అధికారికంగా స్పందించలేదు. ఆమెకు మంత్రి పదవి ఖాయమైందని, ఏ శాఖ ఇవ్వాలనే దానిపై చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కవిత ఎపిసోడ్ పై బీజేపీ నేతలెవ్వరూ స్పందించవద్దు' అని కిషన్ రెడ్డి అన్నారు

## హరీశ్రావు, ఈటల రహస్య భేటీ




TPCC చీఫ్ మాజీ మంత్రులు హరీశ్రావు, ఈటల రాజేందర్పై TPCC చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న శామీర్పే టలోని ఓ ఫామ్ హౌస్లో హరీశ్రావు, ఈటల రాజేందర్ రహస్యంగా కలుసుకున్నారన్నారు. అనంతరం వాళ్లు ఇద్దరు KCRతోనూ.. మాట్లాడారని చెప్పుకొచ్చారు. కాళేశ్వరం విషయంలో కమిషన్కు వాస్తవాలు చెప్పి మోదీ మనిషి అనిపించుకుంటారా లేదా KCRకు అనుకూలంగా చెప్పి BJP వ్యతిరేకి అనిపించుకుంటారా అని ఈటలకు సవాల్ విసిరారు.

## బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు
# కంటిమీద కునుకు లేదు

**ప్రధాని మోదీ- బ్రహ్మోస్ క్షిపణి దెబ్బకు పాక్ విలవిల్లాడిందన్న మోదీ**

**ఆపరేషన్ సిందూర్ తో పాక్ సైన్యం యుద్ధం ఆపమని వేడుకుందని ఎద్దేవా**




పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని వెల్లడిభారత క్షిపణులు తమ లక్ష్యాలను ఛేదించాయని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అంగీకారంభారత బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేకుండా చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, నేడు కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్‌లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ 'సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగిల్చింది" అని ఆయన పేర్కొన్నారు.భారత క్షిపణులు - మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి - తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు. బ్రహ్మోస్ దాడికి కొద్దిసేపటి ముందే పాకిస్థాన్ కూడా దాడికి సిద్ధమైందని ఆయన తెలిపారు. మే 10వ తేదీ తెల్లవారుజామున బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణులు పాకిస్థాన్‌లోని కీలకమైన నూర్ ఖాన్ వైమానిక స్థావరం, ఇతర లక్ష్యాలను తాకినట్లు షరీఫ్ అంగీకరించారు.

# చిట్ చాట్లు ఏంటి

**ధైర్యముంటే ప్రెస్మీట్ పెట్టండి రఘునందన్**



TG: అన్నాచెల్లెళ్ల గురించి చర్చ జరగాలనే కవిత డ్రామాలు ఆడుతున్నారని BJP MP రఘునందన్ రావు ఎద్దేవా చేశారు. 'చిటా చాట్లు ఏంటి? ధైర్యముంటే ప్రెస్మీట్లు పెట్టండి. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి. పేరు, ఊరు, స్థలం చెప్పి, స్పష్టంగా మాట్లాడండి. మా పార్టీని లాగొద్దు. BRSగతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది కానీ మేం వారితో కలవలేదు. BJP ఎదుగుదలను అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారు' అని ఆరోపించారు.

# పవన్ సర్వే చేయిస్తున్నారా?

## ఈసారి ఎన్నికల్లో పోటీకి ఇప్పటి నుంచే సిద్ధమవుతున్నారా




ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసేన పార్టీ బలోపేతానికి పెద్దగా చర్యలు తీసుకోవడం లేదుఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ జనసేన పార్టీ బలోపేతానికి పెద్దగా చర్యలు తీసుకోవడం లేదు. దానంతటఅదే బలపడుతుందన్నది ఆయన నమ్మకం కావచ్చు. క్యాడర్ తో పాటు అభిమానులు, క్యాస్ట్ కూడా తనకు కలసి వస్తుందని, అదే తనను ఎన్నికల నాటికి బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. అందుకే పెద్దగా రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతంపై ఫోకస్ పెట్టడం లేదు. వచ్చే ఎన్నికల్లోనూ కూటమితోనే కలసి పోటీ చేస్తున్నామన్న క్లారిటీ రావడంతో పవన్ కల్యాణ్ నియోజకవర్గాల ఇన్ ఛార్జిల విషయంలోనూ ఆచి తూచి వ్యవహరిస్తున్నారట. అనవసరంగా ఎక్కువ మందిని నియమించుకుని, వారు ఏదో వివాదంలో చిక్కుకుని పార్టీకి, తనకు చెడ్డపేరు తెస్తారన్న భయం మాత్రం పవన్ కల్యాణ్ లో కనిపిస్తుంది.

**ఎంపికయిన వాటిలోనే...**

అందుకే ముందుగా ఎంపిక చేసుకున్న నియోజకవర్గాల్లో నమ్మకమైన నేతలను, సుదీర్ఘకాలం నుంచి పార్టీతో నడుస్తున్న వారికి మాత్రమే ఇన్ ఛార్జి పదవులును కట్టబెడుతున్నారు. అంతే తప్ప 175 నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జుల నియమించి, అక్కడ టీడీపీ, జనసేన లేదా బీజేపీ, జనసేనలకు మధ్య అనవసర వివాదాలు తలెత్తుతాయని భావిస్తున్నారు. అందుకే ఇప్పటి వరకూ చాలా నియోజకవర్గాల్లోనూ ఇన్ ఛార్జులు లేరు. వచ్చే ఎన్నికల్లో అసెంబ్లీ స్థానాలు పెరిగితే తాను తీసుకోవాల్సిన స్థానాలపై కూడా అంచనా రావడానికి ఒక సర్వే చేయించాలని కూడా పవన్ కల్యాణ్ సిద్ధమవుతున్నారని తెలిసింది. పేరున్న సంస్థ చేత సర్వేచేయించి జనసేనకు బలం ఉన్న యాభై నియోజకవర్గాల పేర్లను ఆయన తెప్పించుకోవాలని భావిస్తున్నారు.

**ఆ నియోజకవర్గాల్లోనే...**

ఢిల్లీకి చెందిన సంస్థకు ఈ బాధ్యతలను అప్పగించాలని పవన్ కల్యాణ్ నిర్ణయించినట్లు సమాచారం. సర్వేలో వచ్చిన స్థానాలను అడిగి తీసుకునేందుకు ఆయన సిద్ధమయ్యారు. ఆ సర్వే వచ్చిన తర్వాత ఆ స్థానాల్లో ఇన్ ఛార్జులు లేకపోతే అప్పుడు అక్కడ నమ్మకమైన వారిని నియమించడమా? లేదా తనకు దగ్గరగా ఉన్న నేతలను అక్కడ ఇన్ ఛార్జులుగా పెట్టడమా? అన్నది చేస్తారని పార్టీ వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. యాభై నుంచి అరవై బలమైన అసెంబ్లీ స్థానాలతో పాటు ఐదు పార్లమెంటు స్థానాల పేర్లను కూడా తనకు సర్వే చేసి ఇవ్వాలని సదరు సంస్థకు పవన్ కల్యాణ్ బాధ్యత అప్పగించినట్లు తెలిసింది. అదే నిజమైతే వచ్చే ఎన్నికల్లో జనసేన ఐదు పార్లమెంటు, యాభై శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# జగన్ అరెస్టుకు ముహూర్తం ఫిక్స్..!

## సన్నిహితులతో సాయిరెడ్డి వెల్లడి



ఏపీ మద్యం కుంభకోణంపై కూటమి ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తోంది. ఇప్పటికే ఈ స్కాంలో వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి, రాజ్ కెసిరెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డితో పాటు రిటైర్డ్ ఐఏఎస్ ధనుంజయ్ రెడ్డి, జగన్ మాజీ ఓఎస్టీ కృష్ణమోహన్ రెడ్డి, భారతీ సిమెంట్స్ డైరెక్టర్ బాలాజీ గోవిందప్పను నిందితులుగా చేర్చి, వీరిలో కొందరని అరెస్టు చేసి జైలుకు కూడా పంపారు. ఈ నేపథ్యంలో ఇక తదుపరి అరెస్టు మాజీ సీఎం వైఎస్ జగన్ దేనన్న ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. దీనిపై ఈ మధ్యే జగన్ కూడా స్పందించారు.అరెస్టుకు భయపడేది లేదని, తాను విజయవాడలోనే ఉన్నానని జగన్ ఇప్పటికే చెప్పేశారు. ఈ నేపథ్యంలో సీఐడీ వేగంగా పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జగన్ ను అరెస్టు చేసేందుకు పక్కా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. దీనిపై వైసీపీ మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి తన సన్నిహితులకు ఇప్పటికే కీలక సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మధ్యే తిరుపతి వెళ్లిన విజయసాయిరెడ్డి లిక్కర్ స్కాంలో జగన్ ఎప్పుడు అరెస్టు అవుతారో వారికి వెల్లడించినట్లు సమాచారం.విజయసాయిరెడ్డి తన సన్నిహితులతో పంచుకున్న సమాచారం ప్రకారం లిక్కర్ స్కాంలో వైఎస్ జగన్ ను సీఐడీ వచ్చే నెల 10వ తేదీ లోపు అరెస్టు చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వం పావులు కదుపుతోందని తెలుస్తోంది. అయితే సాయిరెడ్డి బహిరంగంగా ఏమీ మాట్లాడలేదు. తనను కెలకొద్దని మాత్రం ఇప్పటికే వైసీపీలో జగన్ కోటరీగా ఆరోపిస్తున్న వారికి హెచ్చరికలు పంపారు. ఆ తర్వాత వైసీపీ కూడా సైలెంట్ గా ఉంటోంది. అయితే సాయిరెడ్డి చెప్పిన సమాచారం నిజమే అయితే మాత్రం జగన్ విషయంలో కూటమి తీసుకునే నిర్ణయం, దాని పర్యవసానాలు ఎలా ఉండబోతున్నాయన్న దానిపై చర్చ జరుగుతోంది.మరోవైపు ఇప్పటికే ఓసారి మద్యం స్కాంలో సాక్షిగా హాజరై సీఐడీ సిట్ కు పలు వివరాలు వెల్లడించిన సాయిరెడ్డి.. ఇప్పుడు ఈ స్కాంలో జగన్ అరెస్టుపై చెప్పారని భావిస్తున్న రహస్య సమాచారంపై వైసీపీ నేతలు మాత్రం స్పందించడం లేదు. సాయిరెడ్డి వంటి కూటమికి అమ్ముడుపోయిన రోగ్ ఎంపీ చెప్పే మాటలకు విలువేముంటుందని జగన్ స్వయంగా వ్యాఖ్యానించారు.

# థియేటర్ల రచ్చ జగన్‌కు, పవన్‌కు పోలికా



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్.. రాష్ట్రంలో థియేటర్ల వ్యవస్థ మీద ఫోకస్ చేయడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు కోరుకున్న రేట్లు ఇచ్చి పూర్తి ప్రోత్సాహం అందిస్తుండగా.. తన సినిమా ‘హరిహర వీరమల్లు’ విడుదలకు సిద్ధమవుతున్న తరుణంలో థియేటర్ల సమ్మెకు పిలుపునివ్వడం పట్ల ఆయన తీవ్ర అసంతృప్తితోనే ఉన్నట్లు కనిపిస్తోంది.ఈ క్రమంలోనే ఆయన ఇకపై రేట్ల కోసం వ్యక్తిగతంగా వచ్చి ప్రభుత్వాన్ని ఎవ్వరూ కలవాల్సిన అవసరం లేదని తేల్చేశారు. ఛాంబర్ ద్వారా, ఒక పద్ధతి ప్రకారమే ఇవి జరుగుతాయన్నారు. మరోవైపు థియేటర్లలో సౌకర్యాలు, క్యాంటీన్లలో ధరలతో పాటు భద్రత ఏర్పాట్లు ఎలా ఉన్నాయో సమీక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీని మీద వైసీపీ మద్దతుదారులు విమర్శలు చేయడం మొదలుపెట్టారు. అప్పట్లో జగన్ ఇలాంటి చర్యలు చేపడితే తిట్టిన వాళ్లు.. ఇప్పుడు పవన్‌ను ఎలా సమర్థిస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు.ఐతే ఈ విషయంలో పవన్‌కు, జగన్‌కు పోలిక పెట్టడమే అసమంజసం. జగన్ థియేటర్ల మీద ఉక్కు పాదం ఎందుకు మోపారు? ఎలాంటి చర్యలు చేపట్టారు అన్నది తెలియంది కాదు. సరిగ్గా పవన్ సినిమా రిలీజ్ కాబోతుండగా.. అదే రోజు థియేటర్ల మీద అధికారులు దాడులకు వెళ్లారు. అప్పటికప్పుడు థియేటర్లను మూయించారు. షోలు రద్దు చేయించారు. ఎన్నో ఏళ్ల ముందు జీవోను బయటికి తీసి 5, 10 రూపాయలకు టికెట్లు అమ్మించారు. ఇవన్నీ కక్షపూరితంగా చేపట్టిన చర్యలన్నది స్పష్టం. ముందు పవన్ సినిమాను దెబ్బ కొట్టడానికి ప్రయత్నించారు. తర్వాత మొత్తంగా ఇండస్ట్రీనే తమ కాళ్ల ముందుకు వచ్చేలా చేసుకున్నారు.కానీ ఇప్పుడు పవన్ చేస్తున్నది కక్ష సాధింపు అని ఎవ్వరైనా అనగలరా? ఆయన అన్నీ నిబంధనల ప్రకారం జరగాలంటున్నారు. ఏ సినిమాకు ఆ సినిమా నిర్మాతలు వచ్చి వ్యక్తిగతంగా టికెట్ల రేట్ల కోసం అడగడం వద్దంటున్నారు. ఛాంబర్ ద్వారా ఇధంతా జరగాలంటున్నారు. ఇక కోరుకున్న రేట్లు పొందారు. పెద్ద సినిమాలకు అదనపు రేట్లూ వస్తున్నాయి. అలాంటపుడు థియేటర్లలో అన్నీ నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా.. ప్రేక్షకులకు అన్ని సౌకర్యాలూ అందుతున్నాయా.. భద్రత ప్రమాణాలు పాటిస్తున్నారా పరిశీలించమని అధికారులను ఆదేశించారు. వాళ్లు ఆ పనిలోనే ఉన్నారు. ఇందులో కక్ష సాధింపు ఏముంది? జగన్ చేసింది, పవన్ చేసింది ఒక్కటే ఎలా అవుతుంది?

# పీవోకేపై పెద్ద ప్లానా ? మైండ్ గేమా



పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ అంశంపై ఈ మధ్య ప్రధాని మోదీ, రక్షణమంత్రి రాజ్ నాథ్, హోంమంత్రి అమిత్ షా తరచూ మాట్లాడుతున్నారు. స్వాధీనం చేసుకోబోతున్నామని సంకేతాలు ఇస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ సిందూర్ కు.., విరామం ఇచ్చిన తర్వాత ఈ మాటలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. యుద్ధం కొనసాగించి ఉంటే పాకిస్తాన్ నుంచి పీవోకే స్వాధీనం సాధ్యమయ్యేదని కొంత మంది చెబుతూ ఉంటారు. కానీ ఇప్పుడు అసలు ప్లాన్ అమలు చేస్తున్నట్లుగా కేంద్రం సంకేతాలు ఇస్తోంది.పీవోకే ప్రజలు మనవాళ్లేనని.. భౌగోళికంగా మాత్రం వేరుగా ఉన్నట్లుగా భావిస్తున్నారని రక్షణ మంత్రి రాజ్ నాథ్ చెప్పారు. త్వరలో వారంతా కలిసిపోతారని ఆయన చెబుతున్నారు. పాకిస్తాన్ లో చర్చలంటూ జరిగితే అది పీవోకే గురించేనని మోదీ చెబుతున్నారు. అయితే పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకోవాలంటే.. ఖచ్చితంగా యుద్ధం చేయాల్సిందే. దౌత్య మార్గాలు, చర్చల ద్వారా పాకిస్తాన్ పీవోకేను భారత్ కు అప్పగించే అవకాశం ఉండదు.పాకిస్తాన్ పై భారత్ మరో సారి దాడి చేసి పీవోకను లాక్కునే ప్లాన్ లు అమలు చేస్తున్నారా లేదా అన్నది ఎవరికీ తెలియదు. పాకిస్తాన్ పై మైండ్ గేమ్ ఆడుతున్నారన్న అభిప్రాయమూ ఉంది. భారత్ యుద్ధం చేసి ఆ ప్రాంతాన్ని కలిపేసుకుంటే పాకిస్తాన్ భారత్ కు నష్టం చేసేలా యుద్ధం చేస్తుంది. వీలైనంత వరకూ దాడులు చేస్తుంది. ఇలాంటి నష్టాలు లేకుండా%ౌ% ప్రధాని మోదీ పీవోకేను కలుపుకునే ప్లాన్లను అమలు చేస్తారని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

## ఏపీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలకు మురళీమోహన్ కీలక విన్నపం




ఏపీలో కూడా సినిమా అవార్డులు ప్రకటించాలన్న మురళీమోహన్

ఒక ఏడాది ఏపీ, మరో ఏడాది తెలంగాణ అవార్డులు ఇవ్వాలని సూచన

ఒకే సినిమాకు రెండు రాష్ట్రాలు పురస్కారాలు ఇవ్వడం సరికాని అభిప్రాయంఆంధ్రప్రదేశ్‌లో కూడా రాష్ట్ర ప్రభుత్వం సినిమా అవార్డులను ప్రకటించాలని ప్రముఖ సినీ నటుడు మురళీమోహన్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అందించే గద్దర్ అవార్డుల ప్రకటన కోసం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలుగు సినిమాకు సంబంధించి రెండు రాష్ట్ర ప్రభుత్వాలు అవార్డులు ఇచ్చే విషయంలో ఒక అవగాహనకు రావాలని, వివాదాలకు తావివ్వకుండా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు.ఒకే తెలుగు సినిమాకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ అవార్డులు ఇవ్వడం సరైన పద్ధతి కాదని మురళీమోహన్ అభిప్రాయపడ్డారు. “ఇలా చేయడం వల్ల అనవసరమైన చర్చలకు, వివాదాలకు దారితీస్తుంది. దీనికి బదులుగా, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఒక నిర్ణయానికి రావాలి. ఒక ఏడాది తెలంగాణ ప్రభుత్వం అవార్డులు ప్రకటిస్తే, మరుసటి ఏడాది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించాలి. ఈ పద్ధతి పాటించడం వల్ల ఎలాంటి సమస్యలు ఉండవు” అని ఆయన సూచించారు.ఈ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ... “తెలంగాణలో ఈ సినిమాకు, ఆంధ్రాలో ఆ సినిమాకు అవార్డు ఇచ్చారనేది వివాదానికి దారితీస్తుంది. తెలుగు సినిమాకు రెండు రాష్ట్రాలూ కావాలి. ఒక రాష్ట్రం ఎక్కువ, మరో రాష్ట్రం తక్కువ కాదు. సినిమాకు సంబంధించి తెలుగు ప్రేక్షకులంతా ఒకటే. మన సినిమాలు ప్రపంచవ్యాప్తంగా ప్రదర్శితమవుతున్నాయి. తెలుగు సినిమాలను మనకంటే ముందు అమెరికా వాళ్లు చూస్తున్నారు” అని వివరించారు. తెలుగు సినిమా పరిశ్రమ, ప్రేక్షకుల ఐక్యతను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకోవాలని ఆయన కోరారు. మురళీమోహన్ సూచనపై ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

## ‘ప్రధాని మోదీని చంపేస్తా’ అంటూ బెదిరింపు కాల్



ప్రధాని మోదీని చంపేస్తామంటూ బెదిరింపు కాల్ రావడం.. సంచలనం రేపింది. ప్రధాని బిహార్ లో పర్యటిస్తున్న సమయంలో ఈ బెదిరింపులు రావడంతో నిఘా అధికారులు అప్రమత్తమయ్యారు. మోదీని చంపేస్తానని కాల్ చేసిన 35 ఏళ్ల సమీర్ కుమార్ రంజన్ ను అరెస్ట్ చేశారు. అతడిని విచారించగా కీలక విషయాలు బహిర్గతమయ్యాయి. రంజన్ మెట్రిక్యు లేషన్ కూడా పాస్ కాలేదని... కీప్యాడ్ మొబైల్ ఫోన్తో బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులు తెలిపారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని శుక్రవారం ఉదయం రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం జేఈవో వెంకయ్య చౌదరి డిజిపి కి స్వామివారి రంగనాయకుల మండపంలో తీర్థప్రసాదాలు స్వామివారి చిత్రపటము బహూకరించారు.. జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు, టెంపుల్ డిప్యూటీ ఈవో లోకనాథం తదితరులు...

## కేబినెట్ విస్తరణ లేనట్టే



TG: రాష్ట్ర కేబినెట్ విస్తరణ మరోసారి వాయిదాపడినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యవర్గంపై ఈ నెలాఖరుకు క్లారిటీ ఇస్తామని అధిష్టానం ముందుగా చెప్పినా.. పదవుల కేటాయింపులపై తుది నిర్ణయానికి రాలేకపోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. %ూజ, ూ, దీజ, ూజ%ల్లో ఒక్కొక్కరికి ఛాన్స్ ఇవ్వాలని అధిష్టానం భావిస్తోందట. దీంతో తెలంగాణ కాంగ్రెస్ నేతల నేటి ఢిల్లీ పర్యటన కూడా వాయిదా పడినట్లు సమాచారం.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం 31-5-2025



## శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదినం



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖమాత్యులు గౌరవ శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి జన్మదిన సందర్భంగా ఈ రోజు ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి ఆదేశానుసారంగా ధర్మరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతి రెడ్డి గారి ఆధ్వర్యంలో, మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న %మీాూ% అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారికి పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతూ నిత్యం ప్రజల శ్రేయస్సు కోసం %డ% రాష్ట్రంలో పెట్టుబడుల గురించి తప్పిస్తూ, రాష్ట్ర రాజకీయాల్లో ఒక కొత్త ఒరవడిని సృష్టిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు గారి జన్మదిన సందర్భంగా నాయకుల సమక్షంలో ఇట్టి మహత్తర కార్యక్రమం జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారుఈ కార్యక్రమంలో ధర్మారం మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్లా నాయక్ , మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనారిటీ, న్.ఎస్.యు.ఐ, యువజన కాంగ్రెస్, సోషల్ మీడియా నాయకులు పాల్గొని విజయవంతం చేశారు

## నేడు రాజమహేంద్రవరం రానున్న చత్తీస్ ఘడ్ డిప్యూటీ సీఎం



**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (రాజమహేంద్రవరం, అనపర్తి):**
రాజమహేంద్రవరం మంజీరా హోటల్లో నేడు (మే 31 న) బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే వీర వనిత అహల్యాబాయి హోల్కర్ త్రి శత జయంతి వేడుకకు ఛత్తీస్ ఘడ్ డిప్యూటీ సీఎం అరుణ్ సాహో ముఖ్య అతిథిగా పాల్గొంటారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం బిజెపి కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ వై జంక్షన్ నుండి మంజీరా హోటల్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి మంజీరా హోటల్లో జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. సపరిపాలన అందించిన మహానుభావురాలు, అనేక దేవాలయాలు నిర్మించిన వ్యక్తి యొక్క చరిత్ర ప్రజలందరికీ తెలియజెప్పడం కోసమే ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. జిల్లా బిజెపి శ్రేణులంతా పాల్గొని వీర వనిత అహల్యా బాయి కి నివాళులు అర్పించాలని ఎమ్మెల్యే నల్లమిల్లి విజ్ఞప్తి చేశారు.పార్టీ జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర తదితరులు ఉన్నారు.

## రుద్రూర్ సర్పంచ్ బరిలో దిగుతా కచ్చితంగా గెలుస్తా



రుద్రూర్ లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతా రుద్రూర్ఈసారి జరిగే స్థానిక ఎలక్షన్లో రుద్రూర్ సర్పంచ్ గా పోటీలో దిగుతా, కచ్చితంగా గెలిచి తీరుతానని, మండలంలో అనేక ఏండ్ల నుంచి ఉన్న అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతానని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూరికి, సాయికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రజలకు మెరుగైన న్యాయం అందడం లేదని, ఎంతోమంది ప్రజలు న్యాయం అందక అవస్థలు ఎదుర్కొంటు న్నారని, సంక్షేమ పథకాలు అర్హులకు అందడం లేదని అనరులకే అందుతున్నాయని, రుద్రూర్ మండల అభివృద్ధి కోసం ప్రజల శ్రేయస్సు కోసం తాను ఎలక్షన్లో నిలబడుతున్నానని, కచ్చితంగా గెలుస్తానని రుద్రూర్ ప్రజలపై తనకు నమ్మకం ఉందని అన్నారు.

## స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిర్వేషన్ అమలు చేయాలి

### ఆర్ కృష్ణయ్య, భేరి రామ్ చందర్ యాదవ్ డిమాండ్

విద్యానగర్ బిసి భవన్ లిస్థానిక సంస్థల్లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కేటాయించాలని డిమాండ్ చేసిన బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ %వీూ% టైగర్ ఆర్ కృష్ణన్న మరియు బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ స్థానిక సంస్థల్లో( సర్పంచ్ %వీూజ ్గూజ% మున్సిపల్ కార్పొరేషన్)లో బీసీలకు 42% శాతం రిజర్వేషన్స్ కల్పించిన తర్వాతే ఎలక్షన్లు నిర్వహించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఇచ్చి పూర్తి ఫీజులను ప్రభుత్వం భరించాలి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలనీ కోరారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, కృష్ణ చారి, రమేష్ గౌడ్, సురేష్ ముదిరాజ్, రజక సంఘం వెంకటేష్, నాయి బ్రాహ్మణ సంఘం అశోక్, శేరిలింగంపల్లి మండల్ బీసీ సంఘం అధ్యక్షులు మాధవరావు, గొల్ల ప్రసాద్ యాదవ్, వేణుగోపాల్, మరియు బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు

# ఎడిటర్స్ కామెంట్: నిస్సహాయ కేసీఆర్ !



“అధికారం కోసం తోబుట్టువులు ఒకరినొకరు విశ్వసించరు. అధికారం కోసం కుటుంబ బంధాలు తెగిపోతాయి ”అని చాణక్యుడు తన అర్థశాస్త్రంలో రాజకీయ అధికారం కోసం కుటుంబంలో జరిగే వివాదాల గురించి క్రీస్తు పూర్వం 300 ఏడాదిలోనే చెప్పాడు. అంటే రాజకీయం, అధికారం కోసం ఒకే కుటుంబంలో రక్తం పంచుకు పుట్టినవారి మధ్య పోరాటాలు, యుద్ధాలు అనేవి కొత్త కాదు. వింత కాదు. రాజకీయానికి ఉన్న ప్రధాన లక్షణం అదే. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు చూస్తే వింత కాదు..రోత కాదని అర్థం చేసుకోవచ్చు. వాళ్లేదో అధికారదాహంతో కుటుంబంలో చిచ్చు పెట్టుకుంటున్నారని నిందలు వేయాల్సిన అవసరం లేదు. రాజకీయం రక్త సంబంధీకుల మధ్య చిచ్చు పెట్టడం.. కుటుంబాలను చీల్చడం.. ఒకరి ముఖాలను ఒకరు చూసుకోలేనంత స్థాయికి దిగజార్చేస్తుంది. ఇప్పుడు బీఆర్ఎస్‌లో అదే జరుగుతోంది. అయితే ఎప్పుడైనా .. కరెక్ట్ చేయడానికి పెద్ద మనిషి లేనప్పుడు. ఉన్నా ఆయన మాట ఎవరూ విననప్పుడు ఇలాంటివి జరుగుతూ ఉంటాయి. కానీ బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఇంకా కనుసైగలతో శాసించే పొజిషన్ లో ఉండగానే ఇలాంటివి జరగడం మాత్రం అనూహ్యం.

**మొదటి సారి కవిత తిరుగుబాటు**

కల్వకుంట్ల కవిత అన్న కేటీఆర్ కు వ్యతిరేకంగా ఇప్పటి వరకూ బహిరంగంగా ఒక్క మాట మాట్లాడలేదు. గత కొన్నేళ్ల నుంచి అన్నాచెల్లెళ్ల మధ్య ఆధిపత్య పోరాటం నడుస్తోందన్న గాసిప్స్ మాత్రం ఉన్నాయి. కానీ ఎప్పటికప్పుడు వాటిని బహిరంగంగా తమ అనురాగాన్ని, అన్నాచెల్లెళ్ల మధ్య బంధాన్ని ప్రదర్శించడం ద్వారా చేతలతో ఖండిస్తూ వచ్చారు. కానీ ఇప్పుడు మాత్రం బహిర్గతం అయ్యాయి. అవి ఏ దశకు వెళ్తాయో తెలియదు కానీ రాజకీయాలు మాత్రం జోరుగా సాగుతున్నాయి. కవిత అమెరికాలో ఉన్నప్పుడు ఆమె తండ్రి కేసీఆర్‌కు రాసిన లేఖ లీక్ అయింది. ఆ లేఖను కవితే లీక్ చేశారని ఆమె కాంగ్రెస్ కోవర్టు అన్నట్లుగా కేటీఆర్ ప్రెస్‌మీట్‌లో పరోక్షంగా ఆరోపణలు చేశారు. ఆ స్పందనకు కవిత చాలా సీరియస్‌గా స్పందించారు. కేటీఆర్ కు పార్టీ నడిపే సామర్థ్యం లేదని తనపై తప్పుడు ఆరోపణలు చేయిస్తున్నారని ఘాటుగానే స్పందించారు. ఈ వ్యవహారంతో కల్వకుంట్ల ఫ్యామిలీ రాజకీయాలు బహిరంగమయ్యాయి. అధికారం కోసం కుటుంబం రోడ్డున పడుతోందని విమర్శించేవారు రాజకీయాల్లో ఉంటారు కానీ.. ఇదేమీ వింత కాదు. ఇలాంటి సమస్య అంతా ఎవరో ఒకరు తమకు అన్యాయం జరుగుతోందని గట్టిగా నమ్మినప్పుడే వస్తుంది. ఇప్పుడు బీఆర్ఎస్‌లో కవిత అలాంటి పరిస్థితుల్లో ఉన్నారు. తనను పార్టీ దూరం పెడుతోందని.. రాజకీయ భవిష్యత్ లేకుండా చేయాలని అనుకుంటున్నారని .. పూర్తిగా రాజకీయ వారసత్వం కేటీఆర్ మాత్రమే సొంతం చేసుకోవాలని అనుకుంటున్నారని ఆమె బలంగా నమ్ముతున్నారు. ఇటీవలి కాలంలో జరుగుతున్న పరిణామాలు కూడా అలాగే ఉన్నాయి. కవిత ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టు అయి దాదాపుగా ఆరు నెలల పాటు జైల్లో ఉండి వచ్చిన తర్వాత బీఆర్ఎస్ రాజకీయాల్లో ఆమెకు ఎలాంటి పాత్రా లేకుండా పోయింది. పార్టీ వ్యవహారాలపై ఎలాంటి సమాచారం లేదు. కొద్ది నెలల పాటు సైలెంట్ గా ఉండి ఆ తర్వాత తెలంగాణ జాగృతి పేరుతో తన రాజకీయం తాను చేయడం ప్రారంభించారు. అది ఇప్పుడు సొంత పార్టీ దిశగా వెళుతున్న సూచనలు కనిపిస్తున్నాయి.అధికార వాంఛ బంధాలను ఎంతగా దూరం చేస్తుందో చాలా ఉదాహరణలు ఉన్నాయి.. తమకే దక్కాలి.. తమకు పోటీ ఇంకొకరు ఉండకూడదన్న దురుద్దేశం ఈ బంధాలను మరింతగా దూరం చేస్తుంది. కేటీఆర్, కవిత ఇష్యూలో ఈ రెండు కారణాలు కనిపిస్తున్నాయి. కవిత బీఆర్ఎస్ పార్టీపై తనకూ వారసత్వపు హక్కు ఉందని గట్టిగా నమ్ముతున్నారు. పార్టీలో మరో పవర్ సెంటర్ ఉండకూడదని కేటీఆర్ అనుకుంటున్నారు. అందుకే సోదరి అయినప్పటికీ ఆమెను నిర్దాక్షిణ్యంగా పార్టీకి దూరం చేసే వ్యూహాలు పన్నారు. నిజామాబాద్‌లో కవిత ఓడిపోవడం వెనుక కుట్ర ఉందని ఆమె నమ్ముతున్నారు. మొన్నటి ఎన్నికల్లో జైల్లో ఉండటం వల్ల పోటీ కూడా చేయలేకపోయారు. కారణం ఏదైనా కవిత యాక్టివ్ రాజకీయాల్లో ఉండటం కేటీఆర్‌కు ఇష్టం లేదు. బయటకు తెలిసిన దాని కన్నా.. అంతర్గతంగా కేటీఆర్ ఈ విషయంలో చాలా చేశారన్న విషయం ఇప్పుడిప్పుడే బయటకు వస్తోంది. అన్నా చెల్లెళ్ల మధ్య రాజకీయం ఎవరూ ఊహించని టర్న్ తీసుకుంది. ఎవరికీ అర్థం కాని విషయం.. కేసీఆర్ ఎందుకు చక్కదిద్దలేకపోతున్నారనే. కేసీఆర్ చాణక్యుడని బీఆర్ఎస్ పార్టీ వర్గాలు గట్టి నమ్మకంతో ఉంటాయి. పాలనలో ఉన్నప్పుడు చాలా పెద్ద పెద్ద సమస్యల్ని ఆయన చాలా సులువుగా మౌనంగానే ఉండి.. చివరికి ఒక్క నిర్ణయంతో పరిష్కరించేసేవారు. కానీ ఇప్పుడు కుటుంబంలో ఏర్పడిన వివాదం.. పార్టీలో చీలికకు కారణం అవుతున్నా ఆయన చక్కదిద్దలేకపోతున్నారు. కుమార్తె రాజకియాల విషయంలో కేసీఆర్ సంతృప్తిగా లేరని సంకేతాలు వస్తున్నాయి. వివాదం ప్రారంభమైనప్పుడు ఆయన పట్టించుకోలేదు. ఇప్పుడు పూర్తిగా చేయి దాటిపోయినప్పుడు కూడా పెద్దగా జోక్యం చేసుకుంటున్నట్లుగా కనిపించడం లేదు. కవితతో మాట్లాడాలని ఎంపీ , బంధువు అయిన దామోదర్ రావును పంపించారు. తర్వాత బోయినపల్లి వినోద్ కుమార్ ను పంపించారు. కానీ తండ్రి, కూతుళ్ల మధ్య ఈ మధ్యవర్తులెందుకన్న సందేహం సహజంగానే ఎవరికైనా వస్తుంది. వారి మధ్య అంత గ్యాప్ ఎందుకు వచ్చింది?. సహజంగా తండ్రి కుమార్తె మీదనే ఎక్కువ ప్రేమ చూపిస్తారని అంటారు. కానీ ఇక్కడ కేసీఆర్ %ఔ% కవిత విషయంలో అంత ఎక్కువగా అభిమానం చూపిస్తున్నట్లుగా కూడా కనిపించడం లేదు. కవిత పిల్లలతో కంటే..కేటీఆర్ కుమారుడితోనే కేసీఆర్ కు ఎక్కువ అనుబంధం. ఏదైనా.. ఇక్కడ సందర్భం వచ్చింది కాబట్టి కవిత కంటే కేటీఆర్ కే కేసీఆర్ ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు. కేటీఆర్ దారికి అడ్డం రావొద్దని కవితకు పరోక్షంగా సంకేతాలు పంపుతున్నారు. అంటే ఇక్కడ కవిత కుటుంబ పరంగా కూడా వివక్ష ఎదుర్కొంటున్నారని అనుకోవచ్చు. ఈ పరిణామాలు కవితను మరింత పట్టుదలగా మార్చారని ప్రస్తుత రాజకీయ పరిణామాలు నిరూపిస్తున్నాయి.కల్వకుంట్ల కవిత పోరాడితే పోయేదేం లేదని అనుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్ తో సమానంగా ప్రాధాన్యం దక్కితే ఆమె రాజీ పడిపోయే అవకాశం ఉంది. రేపు కేటీఆర్ కు సీఎం పదవి ఇచ్చినా ఆమె అభ్యంతరం చెప్పకపోవచ్చు.. కానీ తనకూ ప్రాధాన్యం ఉండాలని కోరుకుంటారు. గతంలో కేసీఆర్ తన పార్టీని జాతీయ పార్టీగా మార్చినప్పుడు.. రాష్ట్ర రాజకీయాలు కేటీఆర్‌కు..జాతీయ రాజకీయాలు కవితకు అప్పచెప్పారు. కవిత కేసీఆర్ జాతీయ రాజకీయ వ్యవహారాలన్నీ చూసుకున్నారు. కానీ తాను ఒకటి తలిస్తే విధి మరొకటి తలచిందన్నట్లుగా.. బీఆర్ఎస్ జాతీయ రాజకీయాల దశలన్నీ కుప్పకూలిపోయాయి. చివరికి ఒక్క లోక్ సభ ఎంపీ లేరు. ఉన్న రాజ్యసభ ఎంపీలు ఉంటారో లేదో తెలియదు. అలాంటి స్థితికి వెళ్లిపోయింది. ఇప్పుడు సొంత రాష్ట్రంలో బలపడటమే కీలకం. పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్లు కోల్పోవడం.. ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీ ఎదుగుతూండటం బీఆర్ఎస్ భవిష్యత్ ను కలవరపరిచేదే. బీఆర్ఎస్ ఇప్పుడు ఉనికి సమస్యల్లో ఉందని ఆ పార్టీ అగ్రనేతలకు తెలుసు. కాంగ్రెస్ పై వ్యతిరేకత పెరిగిపోయి.. ప్రజలు బీఆర్ఎస్ వైపు చూసే అవకాశాల్లేవు. బీజేపీకి కూడా ఓ చాన్స్ ఇద్దామనక్నుంటారు. అందుకే కేసీఆర్ తెలివిగా రాజకీయ అడుగులు వేసే ప్రయత్నాల్లో ఉన్నారు. బీజేపీతో పొత్తు లేదా విలీనం దిశగా పార్టీని నడిపిస్తున్నారు. ఈ విషయం రాజకీయంగా కనీస అవగాహన ఉన్న ఎవరికైనా అర్థమయిపోతుంది. దేశంలో చాలా ప్రాంతీయ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి బీజేపీతో సామరస్యంగా ఉండేందుకు ప్రయత్నిస్తూ ఉంటాయి. వైసీపీ అదే చేస్తూ బతికి బట్టకడుతోంది. టీడీపీ సందర్భాన్ని బట్టి విబేధిస్తూ వచ్చింది. ఇప్పుడు బీజేపీతో పొత్తులో ఉండి పార్టీని బలోపేతం చేసుకుంటోంది. కానీ అన్ని పార్టీలు అలాంటి వ్యూహాత్మక రాజకీయాలు చేయలేవు. కేసీఆర్ చేసిన రాజకీయాల వల్ల బీజేపీకి ఆ పార్టీ పై పెద్దగా నమ్మకం లేదు. అదే సమయంలో తెలంగాణలో బీజేపీ బలంగా ఎదుగుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో తిరుగులేని విధంగా పుంజుకుంటోంది. దక్షిణ తెలంగాణలో టీడీపీ సపోర్టు ఉంటే చాలని అనుకుంటోంది. అందుకే బీఆర్ఎస్ పై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. కానీ విలీనం అంటే మాత్రం.. ఆశపడే చాన్స్ ఉంది. ఆ దిశగానే కేసీఆర్ ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారని కవిత నేరుగానే చెప్పేశారు. అదే జరిగితే తన రాజకీయ భవిష్యత్ మరింత గందరగోళంలో పడుతుందని.. కవిత నిర్ణయానికి వచ్చారు.


**అందర్నీ ఒప్పించేలా వ్యవహరించలేకపోతున్న కేసీఆర్**

అయితే కేసీఆర్ తన రాజకీయ పయనం.. పార్టీ భవిష్యత్ గురించి.. రాజకీయాల్లో పార్టీకి పిల్లర్లుగా ఉన్న వారితో ఎందుకు చర్చించడం లేదన్నదే ఇక్కడ సందేహం. వారికి పరిస్థితుల గురించి చెప్పి.. ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నాం మీరందరూ సహకరించాలని చెప్పి ఒకే దారిలో తీసుకు రావొచ్చు. పార్టీలో ఎవరికి ఎలాంటి ప్రాధాన్యం దక్కుతుందో ముందే క్లారిటీ ఇచ్చి పరిస్థితుల్ని సర్దుబాటు చేయవచ్చు. కానీ ఎందుకు ఆయన సర్ది చెప్పలేకపోతున్నారో సామాన్య బీఆర్ఎస్ కార్యకర్తకు కూడా అర్థం కావడం లేదు. బీఆర్ఎస్ ఓ ప్రాంతీయ పార్టీ చీలికలు వస్తే అసలు ఏ చీలిక కూడా ఉనికి కాపాడుకోవడం సాధ్యం కాదు. కేసీఆర్ సాధించిన విజయాలకు ఆయన ఇమేజ్ ఆకాశంలో ఉండాలి. కానీ ఓడిపోయిన తర్వాత ఆయన ఇమేజ్ మరీ దారుణంగా తయారయింది. బయటకు రాకపోవడమో.. మరో కారణమో కానీ ఇప్పుడు ఆయన గురించి మాట్లాడుకునేవారు తగ్గిపోయారు. కుటుంబంలో ఏర్పడిన గొడవల్ని సర్దుబాటు చేయలేక.. పార్టీని గాడిలో పెట్టలేక ఆయన సతమతమవుతున్నారని అనుకోవచ్చు. కేసీఆర్ ఇప్పుడు కవితను బుజ్జగించే పరిస్థితుల్లో లేరు. అలాగని ఆలే నరేంద్ర, విజయశాంతి, ఈటల రాజేందర్ తో పాటు హరీష్ రావు వంటి వారిని వాడుకుని వదిలేసినట్లుగా కుమార్తెను బయటకు పంపించడానికి ఆయనకు మనస్కరించకపోవచ్చు. కానీ ఏం చేయలేకపోతున్నారు. ఇలాంటి పరిస్థితి ఓ దిగ్గజ రాజకీయ నేతకు రావడం అసాధారణమే అనుకోవచ్చు.

**బీఆర్ఎస్ చీలితే ఏ ముక్కకైనా మనుగడ కష్టం !**

కేటీఆర్ నాయకత్వ సామర్థ్యంపై బీఆర్ఎస్ మెజార్టీ నేతలకు నమ్మకం లేదు. కేవలం కేసీఆర్ ను చూసి మాత్రమే వారు కేటీఆర్ కు మద్దతు పలుకుతున్నారు. కేటీఆర్ కన్నా రెండింతలు ఎక్కువగా హరీష్ రావు నాయకత్వంపై పార్టీ నేతలకు నమ్మకం ఉంది. కేటీఆర్ కవిత కన్నా హరీష్ రావు అయితేనే బీఆర్ఎస్ ను సమర్థంగా ముందుకు తీసుకెళ్లరని మెజార్టీ క్యాడర్ అభిప్రాయం కూడా. కానీ బయటకు చెప్పలేరు. అలా చెప్పడం వల్ల మొదటగా నష్టపోయేది హరీష్ రావే. కానీ కేసీఆర్ కు ఇచ్చిన మాట ప్రకారం ఆయన బయటకు రావడం లేదు. రేపు కేటీఆర్, కవిత పార్టీ మాదంటే మాది అని కొట్లాడుకుంటున్న సమయంలో హరీష్ రావు వారిద్దరి వైపు ఉండే అవకాశం లేదు. తనదారి తాను చూసుకుంటారు. మొత్తం పార్టీని తన గుప్పిట్లో తెచ్చుకుంటారు. అప్పుడు పిట్టపోరు..పిట్టపోరు పిల్లి తీర్చిందన్నట్లుగా వారు హరీష్ రావు పార్టీ వైపు దీనంగా చూడాల్సి రావొచ్చు. ఈ పరిణామాలన్నింటినీ కేసీఆర్ అలా నిస్సహాయంగాచూస్తూండిపోతారు. ఆయన ఏమీ చేయలేరు.. చేయాలని అనుకోవడం లేదు.

# “అన్న”ల్ని అలా వదిలేస్తావా జగనన్నా !



వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి జైలు యాత్రలు నిలిపేశారు. గతంలో తమ పార్టీ నేతను అరెస్టు చేయగానే బెంగళూరు నుంచి వచ్చి జైలుకు పోయి పరామర్శించేవారు. జైలు ముందు షో చేయడానికైనా ఆ పని చేసేవారు. కానీ ఇప్పుడు ఇంకా ఇంకా అరెస్టువుతున్నా.. పట్టించుకోవడం లేదు. కాకాణి గోవర్ధన్ రెడ్డి అందాన్ని చూడటానికి జగన్ వస్తారా అని సోమిరెడ్డి కూడా ప్రశ్నిస్తున్నారు. కానీ ఇంకా షెడ్యూల్ ఖరారు కాలేదు. జగన్ ఇప్పటికిప్పుడు పరామర్శించాల్సిన అన్నల జాబితా చాలా ఉంది. విజయవాడ జైలు.. నెల్లూరు జైల్లో చాలా మంది ఉన్నారు.వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి అందర్నీ అన్నా సంబోధిస్తారు. వారి గురించి బయట మీడియాతో మాట్లాడేటప్పుడు అలాగే మాట్లాడతారు. సవాంగ్ అన్నా, సీతారామ్ అన్నా.. ధనుంజయ్ అన్నా.. ఇలా. తాను చిన్నవాడ్నని.. వాళ్లంతా పెద్దవాళ్లని గౌరవం ఇస్తున్నారని అందరూ అనుకుంటారు. జగన్ రెడ్డి ఉద్దేశం కూడా అదే.. కానీ అందరూ వయసులో కాకుండా అనుభవంలో పెద్దవారని అందుకే గౌరవం ఇస్తున్నారని అనుకుంటారు. కానీ వయసులో చిన్నవాడ్ని కానీ వాళ్లనే శాసించే స్థాయిలో ఉన్నానని జగన్ అనుకుంటూ అన్నా అన్నా అని పిలుస్తూంటారు. ఈ అన్నలందరూ జైలుకు ఎందుకు వెళ్లారో జగన్మోహన్ రెడ్డికి బాగా తెలుసు. ఆయనను నమ్మి ఆయన కోసం అడ్డగోలు పనులు చేసినందుకే జైలుకెళ్లారు. మరి వీరిని పరామర్శించేందుకు జగన్ ఎందుకు వెళ్లడం లేదు.. వారి కుటుంబాలకు ఎందుకు ధైర్యం చెప్పడం లేదన్నది వైసీపీ నేతలు వ్యక్తం చేస్తున్న ప్రశ్న. తన కోసం జైలుకెళ్లిన నేతల్నే పట్టించుకోవడంలేదని ఇక సామాన్య కార్యకర్తల్నేం పట్టించుకుంటారని.. క్యాడర్ నిట్టూరుస్తున్నారు.

# ఇంజనీరింగ్ విద్యార్థులపై ఫీజు బారం మోపే ఆలోచన విరమించుకోవాలి

## -PDSU రాష్ట్ర కమిటీ డిమాండ్



–ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు పి.డి.ఎస్.యు. నిరసన – ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన పి డి యస్ యూ బృందం. ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాల ఒత్తిడితో టి ఏ ఎఫ్ ఆర్ సి(తెలంగాణ అడ్మిషన్స్ అండ్ ఫీజ్ రెగ్యులేటింగ్ కమిటీ) ఫీజులు అధిక మొత్తంలో పెంచే ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యస్.అనిల్ డిమాండ్ చేశారు. పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం ఉన్నత విద్యా మండలి కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టి టెక్నికల్ విద్యార్థులపై ఫీజుల భారాన్ని పెంచే ఆలోచనలు విరమించుకోవాలని నినాదాలు ఇచ్చారు. అనంతరం ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణారెడ్డికి పి డి యస్ యూ బృందం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కాంపాటి పృథ్వీ, యస్.అనిల్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యార్థులు కళాశాలలో ప్రవేశాల అవుతున్న సందర్భంలో పేద విద్యార్థుల వద్ద అధిక మొత్తంలో డొనేషన్స్ వసూలు చేస్తూ ముందస్తుగా డిపాజిట్ చేసిన విద్యార్థులకు మాత్రమే కళాశాలలో అవకాశం కల్పిస్తున్నారని దీని మూలంగా పేద విద్యార్థులు డొనేషన్స్ ఇవ్వలేక టెక్నికల్ విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. విద్యార్థుల వద్ద నుండి లక్షల్లో ఫీజు డిమాండ్ చేసే ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాల గుర్తింపును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో టీచింగ్ , నాన్ టీచింగ్ లేమితో సౌకర్యాలు లేకుండా నడుస్తున్న కళాశాల అనుమతులు రద్దు చేయాలని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల వద్ద ఫీజులు డిమాండ్ చేయడం దుర్మార్గమని వారు అన్నారు. ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యాలు మూడేళ్లకి ఒకసారి ఫీజు పెంపు విషయంలో కానీ కళాశాలలో కొత్త కోర్సులు మరియు సీట్ల పెంపు విషయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉండాలని వారు డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా ఫీజుల పెంపును కొనసాగిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాకేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శులు కర్కగణేష్, వెంకటేష్ రాష్ట్ర నాయకులు నాగరాజు, అంగిడి కుమార్,అశూర్, హరీష్ పి డి యస్ యూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా నాయకులు నవీన్, సాయి ప్రశాంత్,అనిల్,పవన్, చెన్నకేశవులు,అభిరామ్, రామ్ రెడ్డి శ్రీనివాస్, రత్న శేఖర్, అశ్విని,ఝాన్సీ, క్లారా తదితరులు పాల్గొన్నారు. విప్లవాభి వందనాలతో...(కాంపాటి పృథ్వీ, యస్ అనిల్)పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు

## ఈరోజు మేడ్చల్ నియోజకవర్గంలో పలు వివాహ వేడుకలకు

## హాజరైన మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్



?? కొంపల్లి వాస్తవ్యులు కేశవ రమేశ్వర్ రెడ్డి గారి కూతురు, వివాహం తూంకుంత జెన్వి కన్వెన్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు.?? మేడ్చల్ నియోజకవర్గం తూముకుంట వాస్తవ్యులు సింగిరెడ్డి వెంకట్రాం రెడ్డి శ్రీమతి నిర్మల గార్ల పుత్రుడు శశిధర్ రెడ్డి శాలిని ల వివాహం దేవర యంజల్ లోని ఎస్విఆర్ కన్వెన్షన్ లో వైభవంగా నిర్వహించారు ?? మేడ్చల్ నియోజకవర్గం మూడు చింతలపల్లి మండలం జగన్ కూడా వాస్తవ్యులు పూజారి బిక్షపతి గౌడ్ శ్రీమతి జ్యోతి గార్ల పుత్రిక సాత్విక సురేష్ గౌడ్ ల వివాహం కేశవరంలోని సూపర్ సంగీత్ ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారు ?? మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెట్టు రమేష్ గారి సోదరుడు మెట్టు గోపాల్ శ్రీమతి సరస్వతి పుత్రిక సిమ్రాన్ దుర్గా ప్రసాద్ ల వివాహం ఎదులాబాద్ లోని గంగాపుత్ర ఫంక్షన్ హాల్ లో వైభవంగా నిర్వహించారుఈ వేడుకలకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ గారు,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ గారు,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి గారు,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,తదితర నాయకులతో కలిసి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# సూపర్ స్టార్ కృష్ణ విగ్రహ ఆవిష్కరణకు బ్రేక్..!

### మహబూబ్ నగర్ మున్సిపల్ నోటీసులు - సూపర్ స్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ కు నోటీసులు



ప్రముఖ నటుడు మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత సూపర్ స్టార్ కృష్ణ విగ్రహాన్ని మహబూబ్ నగర్ మున్సిపల్ ప్రజా ప్రదేశంలో ఏర్పాటు చేసే ప్రక్రియపై కృష్ణ మహేష్ సూపర్ స్టార్ ఫ్యాన్స్ అసోసియేషన్ కు మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నోటీసులు జారీ చేసింది. డీ. ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు ప్రజా రహదారులు, కాలిబాటలు, పక్కదారి మరియు ఇతర ప్రజా వినియోగ ప్రదేశాలలో ఎటువంటి విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి లేదా ఏదైనా నిర్మాణాన్ని నిర్మించడానికి ఎటువంటి అనుమతి ఇవ్వకూడదని మేము నోటీసులో నిర్ధారించారు. ప్రముఖ నటుడు మరియు మాజీ పార్లమెంటు సభ్యుడు దివంగత కృష్ణ విగ్రహ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఈ నోటీసు ద్వారా మిమ్మల్ని ఆదేశిస్తున్నాము అంటూ నోటీసులు జారీ చేశారు. ఇట్టి ప్రతులను కలెక్టర్ తో పాటు ఫిర్యాదు చేసిన నేను సైతం ప్రవీణ్ కుమార్ కూడా పంపించారు. ప్రస్తుతానికి విగ్రహావిష్కరణకు బ్రేక్ పడింది. ఈ కార్యక్రమానికి సూపర్ స్టార్ కృష్ణ అల్లుడు సుధీర్ బాబు మరో యువ నటుడు గల్లా అశోక్ రావాల్సి ఉంది. ప్రస్తుతం కార్యక్రమం రద్దు కావడంతో కార్యక్రమం కొనసాగదు.

# అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేయాలి

## ఎ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య



**గణపురంమే 30** భారత రాజ్యాంగ పరిరక్షణకు గ్రామ స్థాయి నుండి అంబేద్కర్ సంఘాలను బలోపేతం చేస్తూ నేటి యువత ముందుకు రావాలని ఎ వై ఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య పిలుపునిచ్చారు.శుక్రవారం గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు శనిగరపు రాజేందర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడుతూ నిమ్న జాతి కులాల అభ్యున్నతికి కృషి చేసిన ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని మతోన్మాదుల నుండి రక్షించుకోవడానికి దేశవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉన్న యువత ముందుకు రావాలని అలాగే గ్రామ కమిటీలు వేసి సంఘాలను బలోపేతం చేయాలని అన్నారు మనుధర్మ శాస్త్రం ప్రకారం శూద్రుడు చదువుకోకూడదు మన దేవుడు అంబేద్కర్ రాజ్యాంగం రాసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బహుజన వర్గాలకే చదువుకునే హక్కులు కల్పించారు 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించారని స్త్రీల కోసం ప్రత్యేక హక్కులు వారి స్వేచ్ఛ కోసం కార్మికుల కోసం ప్రత్యేక చట్టాలు భారత రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛ ద్వారా చదువుకున్న వారు ఇప్పుడు మనుధర్మ శాస్త్రాల సిద్ధాంతాలను నెత్తిన పెట్టుకొని భారత రాజ్యాంగాన్ని మార్చాలి అంటూ స్వేచ్ఛ హక్కులు కాలరాసే విధంగా ముందుకు పోతున్న సమాజాన్ని చూసి సిగ్గుపడాలో తెలియడం లేదని ఆయన అన్నారు. గణపురం మండల కమిటీ అధ్యక్షున్ని ఇదివరకే ఎన్నుకోవడం జరిగింది పూర్తి కమిటీ సభ్యులను మండలంలోని ప్రతి గ్రామం నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నుండి జూన్ 01 ఆదివారం ఎన్ని కోవడం జరుగుతుందని తెలిపారు.గణపురం గ్రామ కమిటీ ని కూడా ఎన్నుకోవడం జరుగుతుందని ఎస్సీ ఎస్టీ బిసి వర్గాలు అందరూ పాల్గొనాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బత్తిని శంకర్ గౌడ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు రాస పెల్లి భద్రయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ ఆరుముళ్ళ ఎల్ల స్వామి మాజీ అధ్యక్షులు దూడపాక దుర్గయ్య ముప్పిడి శంకర్ దూడపాక శ్రీనివాస్ ఎలకపల్లి రమేష్ కుమ్మరి రవి దూడపాక పున్నం ఎంజపెల్లి రవికుమార్ కనకం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


### పెండ్లి వేడుకలో పాల్గొన్న గౌరవ మాజీ మంత్రి వర్యులు జోగు రామన్న,గౌరవ ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్





జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన మున్నూర్ కాపు మండల అధ్యక్షులు కశెట్టి లక్ష్మణ్ కొడుకు వివాహానికి గౌరవ మాజీ మంత్రి జోగు రామన్న, గౌరవ ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, బిఆర్ఎస్ నాయకులు బాధవత్ పూర్ణ చందర్ నాయక్ హాజరై నూతన వధూవరులను అక్షింతలేసి ఆశీర్వదించారు. వారితోపాటు బి ఆర్ ఎస్ వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్ గారు స్వాస్ స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కరింగుల ప్రణయ్, మరియు బీఆర్ఏస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోదరా చలో హైదరాబాద్




31న జరిగే TJF రజతోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షుడు గౌరవ అల్లం నారాయణ సార్ గారి నాయకత్వంలో మే 31 2025 జలవిహార్ ఆడిటోరియం హైదరాబాద్ లో ఉదయం 10 గంటలకు , జరుగుతున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం 25వ రజతోత్సవ సభ మరియు సంబరాలకు తెలంగాణ రాష్ట్రంలోని మండల స్థాయిలో జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న జర్నలిస్టు సోదరులంతా కదం కదం తొక్కుతూ హైదరాబాదుకు పయనం అవుతున్నా సందర్భంగా జర్నలిస్టు కుటుంబ సభ్యులందరికీ స్వాగతం సుస్వాగతం.... అల్లం నారాయణ సార్ నాయకత్వం వర్ధిల్లాలి మేడ్చల్ జిల్లా నుండి జర్నలిస్టు సోదరులంతా పెద్ద ఎత్తున తరలివ చ్చి టీజేఎఫ్ 25 సంవత్సరాల రజోత్సవ వేడుకలను విజయవంతం చేయండి మీ బొమ్మ అమరేందర్ టీయూడబ్ల్యూజే %ఖఔజీ ు%143 మేడ్చల్ జిల్లా అధ్యక్షులు

## మర్యాద పూర్వకంగా మాజీ ఎమ్మెల్యే "సత్తి"ని కలిసిన శ్రావణ్ కుమార్



**తెలుగు - వెలుగు,తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):**
వైకాపా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ విభాగం కార్యదర్శిగా ఇటీవల నియమితులైన మోర్త శ్రావణ్ కుమార్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం అనపర్తి వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే సత్తిని కలిసిన శ్రావణ్ కుమార్ ను మాజీ ఎమ్మెల్యే, పలువురు నేతలు సత్కరించారు.కీలక పదవి చేపట్టిన శ్రావణ కుమార్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే సత్తి సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టివిఎన్ఏఆర్ కుమార్ ని సత్కరించిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):**
జల వనరుల శాఖ,ఇంజనీర్-ఇన్-చీఫ్ (పరిపాలన) గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న టివిఎన్ఏఆర్ కుమార్ దంపతులను అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం విధినిర్వహణలో అంకితభావంతో పనిచేసి ఎంతోమందికి ఆదర్శంగా నిలిచి జలవనరుల శాఖలో చీఫ్ ఇంజనీరుగా వివిధ విభాగములైన కేంద్రియ రూపకల్పన మరియు స్టేట్ డ్యామ్ సేఫ్టీ హైడ్రాలజీ జలవనరులశాఖలో ఉద్యోగ భాధ్యతలు నిర్వర్తించి,జల వనరుల శాఖ,ఇంజనీర్-ఇన్-చీఫ్ (పరిపాలన) గా ఉద్యోగ విరమణ చేస్తున్న కుమార్ దంపతులను ఎమ్మెల్యే నల్లమిల్లి సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎన్ చౌదరి (సాయి) తదితరులు ఉన్నారు.

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంపై



ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన అర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపే తానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహి తంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శు భ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తు న్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధిం చినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మురుగునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యుల ను చేయడంతో పాటు, గ్రామాలను పరిపుష్టం చేసేలా కార్యక్రమాలను రూపొందించాల్సి ఉంది.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

### - గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి జోడించాలి



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామిలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

### - ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

### నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబో మంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ. మిర్చిని అధికంగా సాగు చేసిన గుంటూరు, ప్రకాశం, కర్నూలు, కృష్ణా, అనంతపురం జిల్లాల రైతులు ఈ నష్టాల్లో సింహభాగం భరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో రైతులకు నష్ట పరిహారం, బీమా చెల్లిస్తేనే రైతుకు భరోసా దక్కుతుంది.. నకిలీ, కల్తీ విత్తనాలమ్ముతున్న అక్రమార్కులపై కఠిన చర్యలు చేపట్టక పోతే మార్కెట్లో వారు పెత్తనం చెలాయిస్తారు. ఈ సమస్యలపై అధ్యయనం చేసి ఆదుకోవాల్సి ఉంది.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం 31-5-2025


# పెరిగిన ధరలు.. ద్రవ్యోల్బణం కట్టడికి మార్గాలేవీ



**న్యూఢిల్లీ :** దేశంలో ఆహార పదార్థాల ధరలు మిగతా నిత్యావసరాల ధరలకన్నా అధికంగా పెరుగుతు న్నాయి. ఈ ఏడాది జులైలో అన్ని వస్తువుల ద్రవ్యోల్బణం మొత్తంగా 7.44 శాతం ఉంది. ఆహారధాన్యాలు, కాయగూరలు, పాల ఉత్పత్తులు, తదితర ఆహార పదార్థాల ధరల ద్రవ్యోల్బణం విడిగా చూస్తే 11.5 శాతం ఉంది. టమాటా వంటి కొన్నింటి ధరలు అసాధారణంగా పెరిగినందువలన వాటిని అధికంగా సరఫరా చేసేవిధంగా కొన్ని చర్యలను ప్రభుత్వం తీసుకుంది. దాని వలన ఆగస్టులో ఈ ద్రవ్యోల్బణం 10 శాతానికి చేరువలోకి వచ్చింది. మొత్తం ద్రవ్యోల్బణం కూడా 6.83 శాతానికి తగ్గింది. అయినప్పటికీ వినిమయ వస్తువుల ధరల పెరుగు దల, అందునా ఆహార ధరల పెరుగుదల ఇంకా ఒక తీవ్ర సమస్యగానే ఉంది. ఆహార ధరలు ఇలా వేగం గా పెరిగిపోతూ వుండడం అనేది కేవలం భారత దేశ సమస్యగా మాత్రమే లేదు. మూడవ ప్రపంచ దేశాలన్నింటితోబాటు సంపన్న పెట్టుబడిదారీ దేశాలలో సైతం ఇది సమస్యగానే ఉంది.

ప్రపంచ వ్యాప్తంగా తలెత్తిన ధోరణి ఇది. మామూలుగా అందరూ దీనికి ఉక్రెయిన్ యుద్ధం కారణం అంటున్నారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా కొరత ఏర్పడిన మాట వాస్తవమే. కాని, ఇప్పుడు మనం చూస్తున్న ద్రవ్యోల్బణం యుద్ధం వలన వచ్చిన కొరత కన్నా, కొరత ఏర్పడబోతోందన్న ముందస్తు అంచనా ఫలితంగా వచ్చింది. యుద్ధం వచ్చిన తర్వాత వాస్తవంగా ఆహార ధాన్యాల సరఫరాలో కొరత ఇంకా ఏర్పడక ముందే ప్రపంచంలో ఆహార ధాన్యాల వ్యాపారంలో లాభాల రేటు చాలా దేశాల్లో పెరిగింది. ఇందుకు అనేక దాఖలాలు ఉన్నాయి. దీనిని బట్టి రాబోతున్న ఆహారధా న్యాల కొరతను దృష్టిలో ఉంచుకుని గుత్త వ్యాపార సంస్థలు ముందుగానే వాటి ధరలను పెంచేశారని స్పష్టమవుతోంది. మన దేశంలో కూడా ఇదే జరిగింది.

అందుకే చాలామంది 'ద్రవ్యోల్బణం మీద ముందస్తు అంచనాలు' ధరల పెరుగుదలకు దోహదం చేశాయని అంటున్నారు. ఆహారధాన్యాల ధరలను నియంత్రించడానికి రెండు మార్గాలున్నాయి. మొదటిది, ప్రభుత్వం ద్రవ్య విధానాన్ని తగువిధంగా మార్పు చేయడం. ఇందులో వడ్డీ రేట్లను పెంచడం, రుణ లభ్యతను అదుపు చేయడం అనే రెండు చర్యలు ఉంటాయి. పాత రోజుల్లో ఇటువంటి సందర్భాలలో ఆహారధాన్య వ్యాపారులకు మాత్రమే రుణ లభ్యతను అదుపు చేసేవారు. దాని ఫలితంగా వారు ఎక్కువ నిల్వలను ఉంచుకోవడం సాధ్యపడేది కాదు. అప్పుడు ఆహారధాన్యాల ధరలు తగ్గేవి. కాని ప్రస్తుత నయా ఉదారవాద కాలంలో కొన్ని తరగతుల వ్యాపారులకు మాత్రమే నియంత్రణ అమలు చేయడం సాధ్యం కాదు. అందుచేత అందరికీ రుణ లభ్యతను అదుపు చేయాల్సి వుంటుంది. దీని వలన చిన్న, మధ్య తరహా పెట్టుబడిదారులు ఎక్కువగా దెబ్బ తింటారు. అది నిరుద్యోగం మరింత పెరగడానికి దారి తీస్తుంది. దాని వలన ప్రజల కొనుగోలు శక్తి మొత్తం మీద చూసినప్పుడు తగ్గిపోతుంది. అంటే ఆహారధాన్యాలకు డిమాండ్ తగ్గుతుంది. దానివలన ద్రవ్యోల్బణం తగ్గుతుంది. నయా ఉదారవాదం ద్రవ్యోల్బణానికి చూపించే పరిష్కారం ఇదే. రెండో పద్ధతి ఏమిటంటే, ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించడం. అప్పుడు ప్రభుత్వం దగ్గరున్న నిల్వలు బహిరంగ మార్కెట్ లోకి కాకుండా నేరుగా ప్రజలకు చేరుతాయి. అప్పుడు నిల్వలు స్పెక్యులేటర్లకు అందుబాటులోకి లేకుండా పోతాయి. వినియోగదారులు బహిరంగ మార్కెట్ నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ వైపు మరలుతారు. ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరించి ఎక్కువ ఆహారధాన్యాలను ప్రజలకు అందించాలంటే అప్పుడు ప్రభుత్వం ఎఫ్‌సిఐ ద్వారా మరింత ఎక్కువగా ఆహారధాన్యాల సేకరణకు పూనుకోవలసి వస్తుంది. ఈ ఏడాది ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో 5 కోట్ల 21 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించాలని నిర్ణయించింది. ఈ పని చేస్తే తప్ప ప్రస్తుత ఆహారధా న్యాల ధరల పెరుగుదలను నియంత్రిం చడం సాధ్యం కాదు. ఎంతో అపఖ్యాతిని ఆర్జించిన నల్ల వ్యవసాయ చట్టాలు ఎంత పనికిమాలినవో ఇప్పుడు బాగా బోధపడుతుంది. రైతులంతా ఉద్యమించి ఆ చట్టాలను రద్దు చేసేవరకూ పోరాడారు గనుక సరిపోయింది. అలా కాకుండా, ఆ చట్టాలే అమలులో ఉండిన్లటైతే మొత్తం దేశంలోని ఆహార ధాన్యాలన్నీ ప్రైవేటు రంగం గుప్పెట్లో ఇరుక్కుపోయి వుండేవి. అప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడం ప్రభుత్వానికి అసాధ్యం అయివుండేది. రైతుల పోరాటం ఈ దేశాన్ని కాపాడింది. అందువల్లే ప్రజా పంపిణీ వ్యవస్థ ఇంకా బతికి ఉంది!!

# విపత్తు నిర్వహణ తక్షణ అవసరం !



విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్టీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్తితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్ధపడాలి. అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహాయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...ఫోటోలు చూడడం..అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# ఐఈడి పేలి ముగ్గురు గ్రామస్తులకు గాయాలు



**చర్ల,మే 30**

తెలంగాణ సరిహద్దు రాష్ట్రమైన ఛత్తీస్గఢ్ బీజాపూర్ జిల్లాలో శుక్రవారం జరిగిన ప్రెజర్ ఐఈడీ పేలుడులో ముగ్గురు అమాయక గ్రామస్తులు తీవ్రంగా గాయపడటం మావోయిస్టుల పిరికితనం చర్యకు తాజా ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటన బీజాపూర్‌లోని మద్దీద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బందేపార గ్రామ సమీపంలో జరిగింది.అందిన సమాచారం ప్రకారం, గోటే జోగా (వయస్సు 45 సంవత్సరాలు), వివేక్ ధోరి (వయస్సు 17 సంవత్సరాలు), బడ్డె సునీల్ (వయస్సు 20 సంవత్సరాలు), ముగ్గురూ దంపయాలోని ఎర్రగుఫా నివసిస్తూఉంటారు . శుక్రవారం ఉదయం 8:30 గంటలకు కుటుంబ పని మీద బందేపార గ్రామం వైపు కాలినడకన వెళ్తున్న సమయంలో నిర్జనమైన అటవీ రహదారిలో, మావోయిస్టులు వేసిన ప్రెజర్ ఐ ఈ డి వారిని తాకి, పెద్ద శబ్దంతో పేలిపోయింది.పేలుడు కు ముగ్గురు గ్రామస్తులు తీవ్రంగా గాయపడ్డారు. కాళ్ళు ముఖంపై లోతైన గాయాలు అయ్యాయి ఈ సంఘటన జరిగిన వెంటనే 108 అంబులెన్స్‌ను సంఘటనా స్థలానికి పంపించారు. బీజాపూర్ వంటి సున్నితమైన జిల్లాలో మావోయిస్టు కార్యకలాపాల మూలాలు ఇప్పటికీ లోతుగా ఉన్నాయి. కానీ అమాయక గ్రామస్తులు కూడా ఈ హింసకు బాధితులుగా మారుతున్నారు . అమాయక గ్రామస్తులకు ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా భద్రతా చర్యలను చేపట్టాలని కోరుతున్నారు .

# బాలవికాస వార్షిక మహాసభ

**బాలవికాస కమిటీ నూతన అధ్యక్షులు,**

**ఉపాధ్యక్షులుగా చల్ల మల్లారెడ్డి, బండి రమేష్‌ఏకగ్రీవంగా ఎన్నిక**




**ఎల్కతుర్తి మే 30**

ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో శుక్రవారం రోజున బాలవికాస నీటి శుద్ధికరణ పథకం వార్షిక మహాసభను అధ్యక్షులు తౌటం నరేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం అయన మాట్లాడుతూ బాలవికాస మొదలై నా కాడినుండి అంచలు అంచలుగా ఎదుగుతూ ఇప్పుడు ఆరు లక్షల నిలువకు తీసుకు వచ్చాము.గ్రామ ప్రజల కొరకు వైకుంఠ రథం, ఫ్రీజర్, బాలవికాస బిల్డింగు కొరకు మూడు లక్షల రూపాయలు గ్రామపంచాయితీ కి ఇచ్చి నిర్మాణము చేసుకున్నాము. ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి లక్ష యాభై వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఇన్ని కార్యక్రమాలు గ్రామం కొరకు చేసుకున్నామని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు పని వద్ద ఆరు వాటర్ క్యాన్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేరే గ్రామ ప్రజలకు వాటర్ కార్డు ఇచ్చి కార్డు ఉపయోగించరాదని ఒకవేళ ఎవరైనా ఇచ్చినచో వాళ్ల సభ్యత్వం రద్దు చేయాలని కోరారు. జంబో క్యాన్లు ఒక్క కార్డు మీద ఎక్కువ క్యాన్లు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కోరారు. రెండు రూపాయలకు క్యాను ఏర్పాటు చేయాలని కోరారు. బాల వికాస నుండి వచ్చినటువంటి అధికారి మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా జిలుగుల గ్రామంలో బాలవికాస కమిటీ ఆధ్వర్యంలో చాలా అభివృద్ధి పనులు చేసుకున్నారు. జెంబో క్యాన్ల గురుంచి ఒక్కరూ 6 క్యాన్ల కన్నా ఎక్కువ తీసుకువెళ్తే వెనుక వచ్చే వారికి వాళ్లకు ఒక్క క్యాన్ వాటర్ కూడా దొరకదని అందుకు ఒక్క కార్డు పై మూడు క్యాన్లు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, విద్యుత్తు ఖర్చులు పెరగడం వల్ల రెండు రూపాయలకు క్యాను ఇస్తే సంఘంలో ఒక్క రూపాయి కూడా మిగలదని కమిటి నిర్ణయం ఫైనల్ కాబట్టి నిర్ణయం వాళ్ళు తీసుకుంటారు. బాల వికాస ఫిల్టర్ వాటర్ ఎలాంటి కీళ్ల నొప్పులు రావు అని ఈ వాటర్ స్వీట్ గా ఉండవని,టీడీఎస్ వాటర్ వల్ల ఎలాంటి హాని జరగదని తెలిపారు. ప్రవేట్ వాటర్ తీయగా ఉంటాయని టీడీఎస్ శాతం తక్కువ ఉన్న నీరు తాగితే అల్సర్ బారిన పడతారని కాబట్టి ప్రతి ఒక్కరూ బాలవికాస వాటర్ తాగాలని తెలిపారు.

**నూతన కమిటీ నియామకం**

బాలవికాస నూతన అధ్యక్షులుగా చల్ల మల్లారెడ్డి, ఉపాధ్యక్షులుగా, బండి రమేష్, కార్యదర్శి గా, బి ప్రభాకర్, సహాయ కార్యదర్శి, రామ్ రెడ్డి, కోశాధికారి, జాను రాజమ్మ, డైరెక్టర్లు, ఇరిగేసి మాధవరావు, కోడూరి రమేష్, రావుల తిరుపతి, దొంతు సాంబ రెడ్డి, ఆరెపల్లి సారయ్య, పాత కమిటీ సభ్యులు నూతన కమిటీ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. మాకంటే ఎక్కువ పనిచేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# 2014 - 2023 చిత్రాలకు గద్దర్ అవార్డులు



2024వ సంవత్సరానికిగాను ఉత్తమ ప్రతిభ కనబరచిన సినీ కళాకారులను గౌరవిస్తూ గద్దర్ ఫిల్మ్ అవార్డులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల్లోని ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి శుక్రవారం అవార్డులను ప్రకటించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ అవార్డుల వివరాలను వెల్లడించారు.

ఏడాదికి మూడు ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి అవార్డులు ప్రకటించామని, 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను మాత్రమే పరిగణనలోకి తీసుకున్నామని జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ తెలియజేశారు. సినీరంగానికి ఉత్తమ సేవలు అందించిన వారికోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆరు ప్రతిష్ఠాత్మక పురస్కారాలను కూడా వీటితోపాటే ప్రకటించారు. వాటి వివరాల్లోకెళ్తే.. 'ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు'కు ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణను, 'పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు'కు ప్రఖ్యాత దర్శకుడు మణిరత్నంను, 'బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు'కు దర్శకుడు సుకుమార్‌ను, 'నాగిరెడ్డి %-% చక్రపాణి ఫిల్మ్ అవార్డు'కు నిర్మాత అట్లూరి పూర్ణచంద్రరావును, 'కాంతారావు ఫిల్మ్ అవార్డు'కు హీరో విజయ్ దేవరకొండను, 'రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు'కు యండమూరి వీరేంద్రనాథ్‌ను జ్యూరీ ఎంపిక చేశారు. అలాగే.. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. జూన్ 14న హైదరాబాద్‌లో జరిగే వేడుకలో ఈ అవార్డుల ప్రదానం జరుగుతుంది.

# ఆ హీరోతో నటించడం ఎంతో అదృష్టం : మాళవిక

తమిళంలో అగ్ర హీరోల సరసన నటించి ప్రతిభావంతురాలైన నటిగా పేరు తెచ్చుకుంది మాళవిక మోహనన్. ఈ భామ తెలుగులో ప్రభాస్ సరసన 'రాజాసాబ్' చిత్రంలో కథానాయికగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటిం గ్ సందర్భంగా ప్రభాస్ మంచితనం, సహృదయతకు తాను ఫిదా అయిపోయానని, ముఖ్యంగా ఆయన ఇంటి నుంచి తీసుకొచ్చే ఫుడ్ అద్భుతమని గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్‌ను పొగడ్తల్లో ముంచెత్తిందీ భామ. తాజాగా మరోసారి ప్రభాస్ గురించి మాట్లాడింది. ప్రభాస్ వంటి గ్రేట్ పర్సన్‌తో నటించడం తన అదృష్టమని, తన కెరీర్‌లోనే మైలురాయిలా నిలిచే చిత్రమవుతుందని ఆమె ఆనందం వ్యక్తం చేసింది. 'నిజంగా ఈ సినిమా ఛాన్స్ రావడం లక్కీగా ఫీలవుతున్నా. షూటింగ్ అంతా సరదాగా సాగిపోతున్నది. ప్రభాస్‌తో స్క్రీన్ షేర్ చేసుకోవడానికి మించిన ఆనందం ఏముంటుంది? ఈ సినిమాను జీవితాంతం గుర్తుంచుకుంటా' అని ఆనందం వ్యక్తం చేసింది మాళవిక మోహనన్. హారర్ కామెడీ థ్రిల్లర్‌గా రూపొందిన 'రాజా సాబ్' ఈ వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.

# కూలీకి 150కోట్లు?



తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్‌పై వయసు కూడా ప్రభావం చూపించలేక పోతున్నది. ఏడు పదులు దాటినా తలైవా ఇమేజ్ మాత్రం అంతకంతకూ పెరుగుతూనే ఉంది. ఆయన సినిమా విజయం సాధిస్తే ఆ ప్రభావం ఎలా ఉంటుందో 'జైలర్' సినిమాతో నిరూపణ అయ్యింది. 220కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఆ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 650కోట్లు వసూలు చేసి, రజనీకాంత్ స్టామినా ఏంటో తెలియజెప్పింది. ప్రస్తుతం 'కూలీ' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు రజనీ. ఆగస్ట్ 15న విడుదల కానున్న ఈ సినిమాకోసం కోట్లాదిమంది తలైవా అభిమానులు ఆతృతగా ఎదురు చూస్తున్నారు. ఇదిలావుంటే.. 'కూలీ' సినిమాకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త కోలీవుడ్ సర్కిల్స్‌లో బలంగా వినిపిస్తున్నది. ఈ సినిమాలో నటించినందుకు గాను 150కోట్ల పారితోషికాన్ని రజనీకాంత్ అందుకున్నారనేది ఆ వార్త సారాంశం. ఇదే గనుక నిజమైతే.. ఇండియాలోనే రికార్డుగా నిలుస్తుందని అంటున్నారు. భాగస్వామ్యం, పర్సంటేజ్ విధానాలతో ప్రమేయం లేకుండా, కేవలం పారితోషికంగా మాత్రమే 150కోట్లు తీసుకోవడం దేశంలోనే రికార్డట. నిజానికి ఈ సినిమా బడ్జెట్ 375 కోట్లని తెలుస్తున్నది. అందులో రజనీ 150కోట్లు, లోకేష్ కనకరాజ్ 50కోట్లు పారితోషికాలను అందుకోగా, ఇతర పారితోషికాలు, సినిమా మేకింగ్‌కి మిగిలిన 275కోట్లు ఖర్చుపెడతారన్న మాట. మరో విషయం ఏంటంటే.. ఇప్పటికే ఈ సినిమాకు 240కోట్ల ప్రీరిలీజ్ బిజినెస్ జరిగిపోయింది. ఇంకా జరగాల్సిన బిజినెస్ చాలా ఉంది. మొత్తం మీద సినిమా నిర్మాత కళానిధి మారన్ ఇప్పటికే సేఫ్ జోన్‌లోకి వచ్చేశారన్నమాట. మరి తలైవానా మజాకా!

# మత్తు కళ్లలో మతిపోగొడుతున్న శ్రీయరెడ్డి



శ్రియ రెడ్డి.. టెలివిజన్ ప్రెజెంటర్, వీడియో జాకీ గా చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఈ అమ్మడు ఎక్కువగా తమిళం, తెలుగు సినిమాల్లో నటించింది. అంతే కాదు మాజీ భారత టెస్ట్ క్రికెటర్ భరత్ రెడ్డి కుమార్తె ఆమె . శ్రియ తన నటనా జీవితాన్ని ప్రారంభించే వీడియో జాకీగా పనిచేసింది. ఈ బ్యూటీ 2002లో "సమురాయ్" అనే తమిళ చిత్రంతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగు, మలయాళ చిత్రాల్లో సుమారు డజను సినిమాల్లో నటించింది. "బ్లాక్" , "తిమిరు", "కంచివరం", "సలార్: పార్ట్ 1 సీజ్‌ఫైర్" లాంటి సినిమాల్లో నటించి మెప్పించింది. ఇక తెలుగులో ఈ భామ మొ దటి చిత్రం "అప్పుడప్పుడు". ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేదు. ఆతర్వాత "బ్లాక్" చిత్రంలో మమ్ముట్టితో కలిసి నటించడం ద్వారా మలయాళంలో మంచి గుర్తింపు పొందింది. శ్రియ 2008లో నటుడు మరియు నిర్మాత విక్రమ్ కృష్ణను వివాహం చేసుకుంది. విక్రమ్ కృష్ణ ప్రముఖ నిర్మాత రెడ్డి కుమారుడు. అలాగే నటుడు విశాల్ కృష్ణ సోదరుడు. వివాహం తర్వాత ఆమె తన భర్తతో కలిసి సినిమా నిర్మాణంలోకి కూడా అడుగుపెట్టింది. ఇటీవల "సలార్" చిత్రంలో రాధా రామ పాత్రలో ఆమె నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఆమె తదుపరి పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ చిత్రంలో కూడా కనిపించనుంది. తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది ఈ బ్యూటీ.

Editer : Gunnala Anil Reddy,Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656